# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 25 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 358/ పేజీలు : 8 / వెల : రూ.5/-




స్టాక్ మార్కెట్‌లో రూ.5 లక్షల కోట్లు హుష్..!



భారీగా పేలుడు పదార్థాలతో భద్రతా బలగాలకు


# తారసపడ్డ మావోయిస్టు..!

## వెతకబోయిన తీగ కాలికి తగిలింది..

భద్రత బలగాలే టార్గెట్‌గా సోమడ పేలుడు పదార్థాలు తీసుకెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. పక్కా సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు సోమడను అరెస్ట్ చేశారు. నవంబర్ నెలలో ఛత్తీస్‌ఘడ్ ఒరిస్సా బోర్డర్‌లో ఎదురు కాల్పులు జరిగాయి.. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అప్రమత్తమయ్యారు.

..2వ పేజీలో

ఛత్తీస్‌ఘడ్ క్యాడర్ మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. మల్కన్‌గిరి సుకుమా బోర్డర్‌లో వరుస ఎన్‌కౌంటర్లతో పదుల సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. అయితే ఇటీవల ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్న మావోయిస్టుల్లో ఏవోబీలోకి చొరబడినట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో మరింత అప్రమత్తమయ్యాయి భద్రతా బలగాలు. అయితే తాజాగా అల్లూరి జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంతరిస్తున్నట్లు సమాచారం భద్రత బలగాలు అందింది. దీంతో అప్రమత్తమైన బలగాలు.. అనుమానాస్పదంగా వెళుతున్న మావోయిస్టును చాకచక్యంగా పట్టుకున్నారు. అదుపులోకి తీసుకుని కూపీలాగడంతో భారీగా పేలుడు పదార్థాలు బయటపడ్డాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్



తన అనుభవ సారాన్నంతా ఒడబోసి.. దావోస్ వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు ఉనికిని చాటుకుంటున్నారు. తనేంటో ప్రూవ్ చేసుకుంటూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయ కంపెనీలతోపాటు ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలతో కూడా సమావేశమవుతున్నారు. జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాసులను కోరారు.

దావోస్‌లో బిజిబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్..

# పెట్టుబడులకు ఆహ్వానం..!

## దావోస్ వేదికపై ఉనికిని చాటుకుంటున్న ఏపీ సీఎం చంద్రబాబు

- తనేంటో ప్రూవ్ చేసుకుంటూ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే ప్రయత్నం చేశారు
- అంతర్జాతీయ కంపెనీలతోపాటు ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలతో కూడా సమావేశమం
- ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యం
- నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు
- ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం
- సడన్‌గా ప్రజంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్..
- అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు
- బంగారు భవితకు సంబంధించి అమూల్యమైన భరోసాలతో పండగలా సాగింది దావోస్ టూర్
- రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు
- ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలి
- ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూస్ వస్తుందన్నారు...విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలి
- ఏపీలోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలి, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్‌ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. అంతేకాదు.. సడన్‌గా ప్రజంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్.. అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు. టోటల్‌గా.. మధురస్మృతులు, బంగరు భవితకు సంబంధించి అమూల్యమైన భరోసాలతో పండగలా సాగింది చంద్రబాబు దావోస్ టూర్. దావోస్ పర్యటనలో వేర్వేరు రంగాలకు చెందిన దాదాపు 15 వాణిజ్య సంస్థల అధిపతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. దావోస్ పర్యటనలో స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. సీఐఐ ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు. సిస్కో, ఎల్జీ కెమ్ , కార్ల్స్‌బెర్గ్ గ్రూప్, ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు, వెల్స్‌పన్ వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై చంద్రబాబు బృందం చర్చలు జరిపింది. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను




పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. అలాగే, మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో భేటీ అయ్యారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో చర్చలు జరిపారు. ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా

రథసప్తమి రోజు వీఐపీ బ్రేక్ దర్శనాలు..

# ఆర్జిత సేవలు రద్దు

## : తితిదే ఈవో

తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాల తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు.

- తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాల తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి
- భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి
- గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలి
- భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- అదనపు ఈవో వెంకయ్యచౌదరి, అధికారులతో కలిసి తిరుమల మాడవీధుల్లో ఏర్పాట్లను ఈవో పరిశీలన
- శ్రీవారి ఉత్సవాల్లో రథసప్తమి అత్యంత ముఖ్యమైనది..
- ఏటా శుక్లపక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో రథసప్తమిని వైభవంగా నిర్వహిస్తారు

2

**తిరుమల:** తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాల తరహాలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. రథసప్తమి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అదనపు ఈవో,



వివిధ విభాగాల అధికారులతో ఈవో సమీక్షించారు. భక్తులు గ్యాలరీల్లోకి ప్రవేశించే, నిష్క్రమణ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనంతరం.. అదనపు ఈవో వెంకయ్యచౌదరి, అధికారులతో కలిసి తిరుమల మాడవీధుల్లో ఏర్పాట్లను ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. "శ్రీవారి ఉత్సవాల్లో రథసప్తమి అత్యంత ముఖ్యమైనది. ఏటా శుక్లపక్ష సప్తమి తిథిలో సూర్య జయంతి సందర్భంగా తిరుమలలో

మూడేళ్లలో అమరావతి

# నిర్మాణం పూర్తి..!!

- రాజధాని అమరావతి టెండర్ల ప్రక్రియను జనవరి నెలాఖరులోపు
- పూర్తిచేసి ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తాం
- మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం
- న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైంది
- నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలన
- ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచాం
- గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసింది
- రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో
- ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం
- అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం
- 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం
- మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది
- రాష్ట్ర స్థాయి అధికారులందూ ఒకేచోట ఉండేలా
- 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం
- ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

**అమరావతి:** రాజధాని అమరావతి టెండర్ల ప్రక్రియను జనవరి నెలాఖరులోపు పూర్తిచేసి ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన



సూర్య



## భారీగా పేలుడు పదార్థాలతో భద్రతా బలగాలకు

# తారసపడ్డ మావోయిస్టు..!

### వెతకబోయిన తీగ కాలికి తగిలింది..

**(మొదటిపేజి తరువాయి)**

పరిధిలో కల్లేరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో మావోయిస్టు ఎసిఎం, యాక్షన్ టీం కమాండర్ కొవ్వాసి సోమడ అలియాస్ ముకేష్‌ను చింతూరు పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన సుక్మా జిల్లా కొంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గోంపాడ్ గ్రామానికి చెందిన సోమడ(33)గా పోలీసులు గుర్తించారు. 14 ఏళ్ల వయసులో కొంట ఏరియా కమిటీ కమాండర్ అయిన వెట్టి మంగుడు అగ్రికల్చర్ టీంలో పార్టీ మెంబర్ గా నియమించారు. సెప్టెంబర్ 2016 వరకు అక్కడే కొనసాగాడు. 2016 సెప్టెంబర్‌లో బూరకలంక అటవీ ప్రాంతంలో మిలిటరీ ట్రెయినింగ్‌లో పాల్గొన్నాడు. ఇతనితో పాటు 40 మంది పార్టీ సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఆ తరువాత CNM ఇంచార్జి అయిన మడకం అర్జున్‌కు గన్‌మేన్‌గా పని చేశాడు. ఆ సమయంలో ఇతనికి సింగల్ షాట్ ఆయుధం కేటాయించారు. అప్పటినుండి డిసెంబర్ 2018 వరకు కొనసాగాడు. అనంతరం కొంటా ఏరియా కమిటీలోకి చేరిన సోమడ, అప్పటి నుండి నవంబర్ 2023 వరకు కొనసాగాడు. డిసెంబర్ 2023లో కొంట ఏరియా కమిటీ యాక్షన్ టీం కు డిప్యూటీ కమండర్ గా నియమితులయ్యాడు. తరువాత అదే నెలలో %గూజవీ% గా పదోన్నతి పొంది.. మార్చి 2024 లో కొంట ఏరియా కమిటీ యాక్షన్ టీం కు కమాండర్ గా నియమితులయ్యాడు. ఇప్పటి వరకు 17 వేర్వేరు కేసుల్లో సోమడ నిందితుడుగా ఉన్నాడు. పక్కా సమాచారంతో సోమడను పట్టుకున్నారు పోలీసులు. అతని నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. 5 ఎలక్ట్రికల్ డెటోనేటర్లు, 2 హ్యాండ్ గ్రనేడ్లు, ఐరన్ ముక్కలు, బ్యాటరీ, మూడు మీటర్ల కార్డెక్స్ వైరు, అయిదు మీటర్ల ఎలక్ట్రికల్ వైరు, స్టీల్ క్యాన్ స్వాదీనం చేసుకున్నారు పోలీసులు. భద్రత బలగాలే టార్గెట్‌గా సోమడ పేలుడు పదార్థాలు తీసుకెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. పక్కా సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు సోమడను అరెస్ట్ చేశారు. నవంబర్ నెలలో ఛత్తీస్‌ఘడ్ ఒరిస్సా బోర్డర్‌లో ఎదురు కాల్పులు జరిగాయి.. ఆ సమయంలో తప్పించుకున్న కొంతమంది మావోయిస్టులు ఏవోబిలోకి వచ్చినట్లు సమాచారం ఉంది. తాజాగా చలపతి ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టుల్లో భయం పెరిగింది. ఈ క్రమంలో మారుమూల ప్రాంతం నుంచి బయటకు వచ్చి సోమడ పట్టుబడ్డాడని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు.

### దావోస్‌లో బిజిబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్..

## పెట్టుబడులకు ఆహ్వానం..!

**(మొదటిపేజి తరువాయి)** ఉంటుందన్నారు. దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూస్ వస్తుందన్నారు. విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని.. అలాగే విజయవాడ, తిరుపతిలోనూ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా ఉంటూ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఒకేరోజు.. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో, WTCA గ్లోబల్ చైర్మన్ జాన్ డ్రూతో, %ఔజుఖీ హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో, టెమాసెక్ హోల్డింగ్స్ ఇండియా హెడ్ రవి లాంబాతో వన్‌టువన్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌లోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరారు.


## మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

**(మొదటిపేజి తరువాయి)** మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడారు. ఇప్పటి వరకు మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజధానిని ప్రపంచంలో టాప్-5లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. మాపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలను ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా మార్చాలని డిజైన్లు రూపొందించాం.రాష్ట్ర స్థాయి అధికారులందూ ఒకేచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్‌లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో ఉండేలా డిజైన్ రూపొందించాం" అని మంత్రి నారాయణ తెలిపారు.

### మార్చి 17 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.. టైం టేబుల్‌లో స్వల్ప మార్పు!

**ఆంధ్రపదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇప్పటికే విద్యార్థులందరూ ప్రిపరేషన్ లో బిజీ గా ఉన్నారు. మార్చి 17 నుంచి పరీక్షలు జరగనున్నాయి. ఈ క్రమంలో సబ్జెక్ట్ వైజ్ పరీక్షల తేదీలను విద్యాశాఖ మరోమారు వెల్లడించింది. పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది..**

**అమరావతి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పబ్లిక్ పరీక్షల టైం టేబుల్ విడుదలైంది. మార్చి నెలలో పబ్లిక్



పరీక్షలు ప్రారంభంకానున్నాయి. సబ్జెక్టుల వారీగా పబ్లిక్ పరీక్షల తేదీలను విద్యాశాఖ వెల్లడించింది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం ఒక్కోరోజు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. మిగతా అన్ని సబ్జెక్టుల పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయి. షెడ్యూల్ ప్రకారం మార్చి 17వ తేదీ నుండి ఏప్రియల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి.

### రథసప్తమి రోజు వీఐపీ బ్రేక్ దర్శనాలు..

## ఆర్జిత సేవలు రద్దు: తితిదే ఈవో

రథసప్తమిని వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకకు సుమారు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. వేడుకల్లో భాగంగా స్వామివారు సప్త వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారు. ఫిబ్రవరి 4న ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ప్రారంభమవుతాయి. అదే రోజు రాత్రి చంద్రప్రభ వాహనసేవతో శ్రీమలయప్పస్వామివారి వాహన సేవలు ముగుస్తాయి" అని ఈవో తెలిపారు.

**భక్తులకు తితిదే సూచనలు...**

రథసప్తమి సందర్భంగా పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

అష్టాదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దు

ఎన్‌ఆర్‌ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

తిరుపతిలో ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడం లేదు

ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు.

బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదు

ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 దర్శనం) టోకెన్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్టు చేయాలి

**శ్రీవారి వాహనసేవల వివరాలు..**

ఉదయం 5.30 గంటల నుంచి 8 గంటల వరకు - సూర్యప్రభ వాహన సేవ

ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు - చిన్నశేష వాహన సేవ

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు - గరుడ వాహన సేవ

మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు - హనుమంత వాహన సేవ

మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు - చక్రస్నానం

సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు - కల్పవృక్ష వాహన సేవ

సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు - సర్వభూపాల వాహన సేవ

రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు - చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

### రిపబ్లిక్ డేకి మూడు రంగులతో ఇలా

## కలర్‌ఫుల్ వంటలు చేయండి..

**ఆగష్టు 15, రిపబ్లిక్ డే రోజున చాలా మంది మూడు రంగులతో కూడిన డ్రెస్సింగ్ ధరిస్తూ ఉంటారు. ఇది చూపరులను కూడా ఆకట్టుకుంటుంది. మరికొంత మంది అనేక రెసిపీలు తయారు చేసి సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. ఈసారి మీరు కూడా తయారు చేసి మీ పిల్లలకు సర్‌ప్రైజ్ చేయండి. మూడు రంగులతో ఎంతో కలర్ ఫుల్‌గా కనిపస్తాయి..**



గణతంత్ర దినోత్సవం దగ్గర పడింది. ప్రతీ ఏటా జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డేని ఎంతో ఘణంగా సెలబ్రేట్ చేస్తుంది ప్రభుత్వం. త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి శుభాకాంక్షలు చెబుతారు. దేశ వ్యాప్తంగా కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. చాలా వరకు ఆగష్టు 15, రిపబ్లిక్ డే రోజున చాలా మంది మూడు రంగులతో కూడిన డ్రెస్సింగ్ ధరిస్తూ ఉంటారు. ఇది చూపరులను కూడా ఆకట్టుకుంటుంది. మరికొంత మంది అనేక రెసిపీలు తయారు చేసి సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. ఈసారి మీరు కూడా తయారు చేసి మీ పిల్లలకు సర్‌ప్రైజ్ చేయండి. మూడు రంగులతో ఎంతో కలర్ ఫుల్‌గా కనిపస్తాయి. ఇంట్లో ఉండే వాటితోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. ఏం చేయాలా అని కొంత మందికి తోచదు. అలాంటి వారికి ఈ టిప్స్ హెల్ప్ చేస్తాయి.

### సెక్యూరిటీ లేకుండా అమరావతిలో....

# నారా భువనేశ్వరి పర్యటన.. ఎందుకో తెలుసా?

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అమరావతి ప్రాంతంలో పర్యటించారు. అది కూడా ఎలాంటి హంగు, ఆర్భాటాలు, భద్రత లేకుండా రాజధాని ప్రాంతంలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే రైతులతో భువనేశ్వరి ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.**

రాజధాని అమరావతిలో నారా భువనేశ్వరి సందర్శన ఆసక్తిని కలిగిస్తోంది. వెలగపూడి రెవెన్యూ పరిధిలో తన నివాసానికి చంద్రబాబు గతంలో కొనుగోలు చేసిన 25 వేల చదరపు గజాల స్థలాన్ని పరిశీలించేందుకు ఆమె నిన్న సాయంత్రం అమరావతి లో పర్యటించారు. త్వరలోనే అక్కడ నివాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని గతంలోనే ముఖ్యమంత్రి అనేక సార్లు తెలిపారు. ఆ స్థలాన్ని తన కుటుంబసభ్యులే కొనుగోలు చేశారని, ఆ నిర్మాణ బాధ్యతలను కూడా భువనేశ్వరి నే చూస్తారని పలు సందర్భాలలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ నేపధ్యంలో సాదాసీదాగా, ప్రత్యేక భద్రత లేకుండా వచ్చిన భువనేశ్వరి సర్వేయర్లతో కలిసి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిన్నసాయంత్రం 5.30 గంటల సమయంలో ఈ6 రోడ్డుకు సమీపంలో ఉన్న ఆ స్థలానికి చేరుకున్న ఆమె



దాదాపు 20 నిమిషాల పాటు పరిశీలన చేశారు. సర్వేయర్లు ఆ స్థలానికి సంబంధించిన ప్లాట్ మ్యాప్, సరిహద్దులను వివరించగా, భువనేశ్వరి ఆ స్థలాన్ని ఆసక్తిగా గమనించారు. ప్లాట్ చుట్టూ ఉన్న జెండాలను చూపుతూ, భవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు.

**స్థానిక రైతులతో ముచ్చట...** ఈ సందర్శన సమయంలో అటుగా వెళ్తున్న వెలగపూడి రైతులు భువనేశ్వరితో ముచ్చటించారు. తమ గ్రామంలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం జరిగి పాలన ఇక్కడి నుంచే ప్రారంభమైనప్పుడు ఎంతో గర్వంగా అనిపించిందని, ఇప్పుడు చంద్రబాబు తన నివాసానికి తమ పరిధిలో స్థలం కొనుగోలు చేయడం మరింత ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. అలాగే, ఈ ప్రాంతంలో త్వరలోనే నిర్మాణాలు ప్రారంభం అవుతాయని తెలుసుకోవడం తమకు భవిష్యత్తులో మరింత అభివృద్ధి తేవొచ్చనే నమ్మకాన్ని కలిగించిందన్నారు.

**అందరి సహకారం అవసరమన్న సీఎం సతీమణి..** ఈ సందర్భంగా భువనేశ్వరి, రైతుల మాటలు శ్రద్ధగా వినుతూ, వారి అభిప్రాయాలను పంచుకున్నారు. నాటి పాత రోజులను గుర్తు చేసుకుంటూ రాజధాని అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్శన రైతులకు, స్థానికులకు కొత్త ఉత్సాహాన్ని కలిగించి, అమరావతి రాజధాని అభివృద్ధిలో మరింత విశ్వాసాన్ని పెంచింది.

### ఓరి దేవుడా! కుప్పకూలిన అంగన్వాడి సెంటర్ పైకప్పు..

## ఐదుగురు చిన్నారులకు గాయాలు

**కొన్ని ప్రభుత్వ బడుల్లో పరిస్థితులు ఎంతదారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇప్పుడు చెప్పబోయే ఘటనే ఓ బెస్ట్ ఎగ్జాంపుల్..! అయితే.. అదృష్టవశాత్తూ పిల్లలకు ప్రాణాపాయం తప్పింది. అంగన్‌వాడీ స్కూల్‌లో పైకప్పు ఊడిపడిన ఘటనలో కొందరు పిల్లలు గాయపడ్డారు. సంగారెడ్డి జిల్లా వెంకటపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగింది ఈ ఘటన. వెంటనే వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.**

వారంతా చిన్న పిల్లలు, అంగన్వాడి బడిలోకి వచ్చి గంట అయ్యింది. అఆఇఈలు మొదలు పెట్టగానే హఠాత్తుగా స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడడంతో అంతా ఉలిక్కిపడ్డారు.



అందులో ఉన్న ఐదుగురు చిన్నా రులకు గాయాలు అయ్యాయి. అసలు అక్కడ ఏమి జరిగిందో అర్థం కాక చిన్నారులు అర్తనా దలు మిన్నంటాయి. అంగన్వాడీ పాఠశాల ప్రారంభం అయిన గంటలోపే పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపోవడంతో ఆందో ళనకు గురయ్యారు. వెంటనే తేరుకున్న అంగన్వాడీ సిబ్బంది స్థానికుల సహాయంతో గాయపడ్డ విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి ఐదు మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. అకస్మాత్తుగా పాఠశాల పైకప్పు ఊడిపడడంతో మౌనిక, హారిక, రిషిక, అంకిత, అవినాష్ అనే విద్యార్థుల తలకు, చేతులకు, కాళ్లకు గాయలయ్యాయి. .దీంతో హుటాహుటిన స్థానికులు స్పందించి విద్యార్థులను నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. మొత్తం అంగన్వాడి పాఠశాలలో 15 మంది విద్యార్థులు ఉండగా.. అందులో ఐదుగురికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆసుపత్రి వద్దకు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి పరామర్శించి, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారులందరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు ఎమ్మెల్యే. అయితే పిల్లకు చిన్న, చిన్న గాయాలు కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇప్పుడు ఉన్న అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరిందని, వెంటనే కొత్త భవనాల్లో అంగన్వాడి సెంటర్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.

## స్టాక్ మార్కెట్‌లో రూ.5 లక్షల కోట్లు హుష్..!

**అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత స్టాక్ మార్కెట్లు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. బుధ, గురువారాల్లో లాభాల్లో క్లోజ్ అయిన సూచీలు.. శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 330 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 113 పాయింట్లు క్షీణించింది. మొత్తానికి శుక్రవారం ఒక్క రోజే స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సంపద రూ.5 లక్షల కోట్లు ఆవిరయ్యింది.**

భారతీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారం కూడా నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలతో ముగియడం ఇది వరుసగా మూడో వారం. బుధ, గురువారాల్లో



లాభాల్లో ముగిసిన సూచీలు.. శుక్రవారంనాడు (జనవరి 24) నష్టాల్లోకి జారకున్నాయి. సెన్సెక్స్ 330 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ కూడా 23,100 పాయింట్ల దిగువకు క్షీణించింది. దీంతో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సంపద శుక్రవారం ఒక్క రోజే దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర ఆవిరయ్యింది. బీఎస్ఈ సెన్సెక్స్ 330 పాయింట్ల నష్టంతో 76,190 పాయింట్ల దగ్గర క్లోజ్ అయ్యింది. ఎన్ఎస్ఈ 113 పాయింట్ల నష్టంతో 23,092 పాయింట్ల వద్ద ముగిసింది. మొత్తానికి ఈ వారంలో జనవరి 20 నుంచి జనవరి 24 వరకు సెన్సెక్స్, నిఫ్టీ 0.5 శాతం క్షీణితను నమోదు చేసుకుంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 4 శాతం నష్టపోయింది. మొత్తానికి బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ జనవరి 23న రూ.424.63 లక్షల కోట్లుగా ఉండగా.. జనవరి 24న రూ.419.61 లక్షల కోట్లకు తగ్గింది. దీంతో మదుపర్ల సంపద శుక్రవారం ఒక్క రోజే ఏకంగా రూ.5.02 లక్షల కోట్లు తగ్గింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఏకంగా 1.6 శాతం నష్టంతో ముగియగా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2.23 శాతం క్షీణితతో క్లోజ్ అయ్యింది. ఎఫ్ఎంసీజీ మినహా బీఎస్ఈలోని అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన ట్రంప్.. పొరుగు దేశాలతో పాటు భారత్ తదితర దేశాలపై అధిక దిగుమతి సుంకాలు విధించే అవకాశముందని అంచనావేస్తున్నారు. దీంతో భారత స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడికి గురవుతున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కొందరు మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపడం కూడా స్టాక్ మార్కెట్ల నష్టానికి కారణం అవుతోంది.

### చుట్టూ ఇంజనీరింగ్ కాలేజీలు, విద్యార్థుల హాస్టల్స్.. మధ్యలో ఇదేం పని..!

**ఎన్ని వార్నింగ్‌లు ఇచ్చినా.. ఎన్నిసార్లు కౌన్సిలింగ్ చేసినా మత్తు బ్యాచ్ మాత్రం తగ్గేదేలే అంటోంది. మీరు ఏదైనా చేసుకోండి.. మా పని మాదే అంటూ చెలరేగిపోతున్నారు. అయితే, మత్తు బ్యాచ్ ఎత్తుల్ని చిత్తుచేస్తూ డ్రగ్స్, గంజాయి ముఠాలకు చెక్ పెడుతున్నారు తెలంగాణ పోలీసులు. తాజాగా ఇళ్ల మధ్య గంజాయి సాగు చేస్తున్న కంత్రీగాళ్ల ఆటకట్టించారు ఎక్సైజ్ పోలీసులు.**

డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ. ఇదీ రాష్ట్ర ప్రభుత్వ టార్గెట్. ఈ క్రమంలో అనేక చర్యలు చేపట్టినా.. చాప కింద నీరులా గంజాయి సరఫరా అవుతున్నాయి. ఏకంగా



ఇళ్ల మధ్యనే గంజాయి మొక్కలను పెంచుతూ పట్టుబడింది ఓ కుటుంబం. ఈ ఘటన హైదరాబాద్ శివారు ప్రాంతంలో వెలుగు చూడటంతో తీవ్ర కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలు పెంచుతున్నారన్న సమాచారంతో పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా దాడులు చేశారు. ఆ ప్రాంతంలో అనేక హాస్టల్స్ ఉన్నా.. వాటన్నింటి మధ్య గుట్టు చప్పుడు కాకుండా గంజాయి మొక్కలను పెంచుతున్నారు. ఈ మొక్కల పెంపకం. ఇటీవల ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం జరిగిన ప్రాంతానికి 30 మీటర్ల దూరంలోనే ఈ గంజాయి మొక్కలను పెంచుతుండటం పోలీసులను షాక్‌కు గురి చేసింది. మంగళ్‌పల్లి గేటు, నాగార్జున సాగర్ రహదారికి అనుకొని ఉన్న రేకుల షెడ్‌లో ఈ మొక్కల పెంపకం సాగుతోంది. ఈ గంజాయిని ఎవరు పెంచుతున్నారనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. చుట్టూ ఇంజనీరింగ్ కాలేజీలు, హాస్టల్స్ మధ్య గంజాయి మొక్కలు దర్శనం ఇవ్వడం చూసి పోలీసులే షాక్‌కు గురయ్యారు. బీహార్ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం ఈ రేకుల షెడ్డులో నివాసం ఉంటోంది. ఆ షెడ్డు పరిసరాల్లో ఈ గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత

**ఆలమూరు జనవరి 24సూర్య న్యూస్ :** ఇటీవల మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన ఖండవల్లి నాగేశ్వరరావు(47) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు గ్రామ జనసేన కార్యకర్తలు అండగా నిలిచారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య,ఒక కుమార్తె ఉన్నారు. సరైన నివాసము లేక పేదరికంలో జీవిస్తున్నారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన 27500. రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి అంజిబాబు ఆధ్వర్యంలో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలలో ప్రతి ఒక్కరము పనిచేస్తున్నామని, కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్రజా పాలన గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ కేవలం

## ప్రజలను ముంచటం కోసమే జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు

**అశ్వాపురం జనవరి 24 సూర్య న్యూస్ :** మండలం లో కందుల కృష్ణ అర్జున్ రావు గృహం నందు జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ అంత తప్పులు తడాకా, అర్హులైన చాలామందికి ఇల్లు కేటాయించలేదని, కాంగ్రెస్ యాడాది పాలనలో జనాలకు చేసింది ఏమీ లేదని, ప్రజా పాలన పేరు మీద సేకరించిన దరఖాస్తు ఏమయ్యాయని, ఇటీవల కుల గణనా పేరు మీద చేసిన సర్వే డేటా ఏమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం నుంచి దరఖాస్తులు పేరుమీద కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, కందుల కృష్ణార్జున రావు, జాలే రామకృష్ణారెడ్డి, సూది రెడ్డి గోపిరెడ్డి, తోకల లత, గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### నగరంలో శానిటేషన్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే

## సహించేది లేదని -జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ

**కృష్ణా బ్యూరో జనవరి 24సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయం స్థానిక 45, 46 డివిజన్లలో పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగుతున్నది? పరిశీలించారు. చెత్త సేకరించే సమయంలో తడి /పొడి చెత్త వేరు చేయించి సేకరించాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ జరుగుతున్నప్పటికీ రోడ్ల వెంబడి చెత్త ఎవరు వేస్తున్నారు, ఎందుకు వేస్తున్నారని, శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఈడేపల్లి చిన్న శక్తి గుడి రోడ్డులో రోడ్డు వెంబడి చెత్త, అపరిశుభ్రత పరిశీలించిన కలెక్టర్ శానిటేషన్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రజలు తడి పొడి చెత్త వేరు చేసి శానిటేషన్ సిబ్బందికి అందించేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువగా చెత్త వేస్తున్న గార్బేజ్ స్పాట్స్ గుర్తించి, ఎవరు వేస్తున్నారో తెలియడం లేదని, అట్టివారిని గుర్తించేందుకు అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని కమిషనర్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని, ఇందులో భాగంగా స్వచ్ఛ మచిలీపట్నం, సుందర మచిలీపట్నం సాధనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపీచంద్, వార్డు ఇన్చార్జి పివి ఫణి కుమార్ మున్సిపల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఈనెల 28న అవనిగడ్డలో జాబ్ మేళా

### డిస్ట్రిక్ట్ కలెక్టర్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ

**కృష్ణా బ్యూరో జనవరి 24 సూర్య న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 28న



Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training, Govt. of Andhra Pradesh)

JOB MELA in KRISHNA DISTRICT
Date: 28-January-2025 ; Time: 09:30 AM
Venue: Government Degree College, Main Road, AVANIGADDA

| S. NO. | COMPANY NAME | JOB ROLE | QUALIFICATION | GENDER | AGE | SALARY | VACANCIES | WORK LOCATION |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Hetero Labs Ltd. | Production, Maintenance, QA/QC | Inter(MPC, BiPC), ITI(Fitters/Electricians), B.Sc/M.Sc(Chemistry), B.Com | Male | 18 - 25 | Rs.1.64 Lakh to 2.8 Lakh Per Annum | 100 | Hyderabad |
| 2. | YSK Info Tech Pvt. Ltd. | Picker, Packer, Helper | Any Qualification | Male | 18 - 30 | Rs. 11,798 to 12,730 Per Month | 30 | Prasadampadu – Vijayawada |
| 3. | Navata Road Transport | Multiple Job Roles | SSC, Inter, ITI, Diploma, Graduation | Male | 18 - 30 | Rs. 10,820 to 17,000 Per Month | 30 | Kanuru – Vijayawada |

Documents Required: Resumes, Xerox copies of Qualification Certificates, Aadhar & PAN
Registration Link: https://naipunyam.ap.gov.in/user-registration
Contact: 79955 34572, 63006 18985
Command Control : 9988853335, 8712655686, 8790118349, 8790117279
SCAN ME
https://naipunyam.ap.gov.in/ AP State Skill Development AP_Skill

మంగళవారం నాడు అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, వైస్సాక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ గతెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఐటిఐ(ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జనవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి తగిన అర్హతలు గలఅభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 79955 34572, 63006 18985 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# బాలికా మేలుకో.. చట్టాలు తెలుసుకో...!

### నేడు జాతీయ బాలికా దినోత్సవం...!

**కృష్ణా బ్యూరో జనవరి 24సూర్య న్యూస్ :** నిత్యం ఎక్కడో ఒకచోట బాలికలు, మహిళలపై దాడులు జరుగుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇంటా, బయటా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉంటున్నారు. ముఖ్యంగా లైంగిక వేధింపులు, దాడులు నిత్యకృత్యంగా తయారయ్యాయి. స్త్రీలు మానసికంగా, శారీరకంగా అనేక రూపాల్లో వేధింపులకు గురవుతున్నారు. అటువంటి దాడులు, వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు బాలికలు, మహిళలకు అండగా అనేక చట్టాలు అమల్లో ఉన్నాయి. సమాజం లోని అసమానతలను తొలగించడానికి, సామాజిక సమతౌల్యాన్ని కాపాడటానికి, బాలికలను సంరక్షించు కోవాల్సిన అవసరం ఉంది. వారికి రక్షణగా ఉన్న చట్టాలను సమర్థంగా వినియోగించు కోగలిగితే స్త్రీ శక్తిని మరే ఇతర శక్తీ అడ్డుకోలేదు. మహిళలకు రక్షణగా ఉన్న కొన్ని ప్రత్యేక చట్టాల గురించి జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మీకు అందిస్తున్న సమాచారం ఇది.. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం. (1994)ఈ చట్టం ప్రకారం మహిళల ఇష్టానికి వ్యతిరేకంగా గర్భ విచ్ఛిత్తికి ఒత్తిడి చేసినట్లయితే శిక్షార్హులు అవుతారు. కుటుంబ సభ్యులు కానీ, ఇతరులు ఎవరైనా కానీ ఆడ శిశువుల భ్రూణ హత్యలకు పాల్పడినట్లయితే ఈ చట్టం ద్వారా మహిళలు రక్షణ పొందవచ్చు. బాధ్యులకు శిక్షలు పడే అవకాశం ఉంటుంది. ప్రతి ప్రయివేటు ఆసుపత్రుల్లో ఈ చట్టానికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. బాల్య వివాహాల నిరోధక చట్టం. (2006)ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయడం నేరం అవుతుంది. బాల, బాలికలను వివాహం చేసుకున్న వారు, చేయించిన వారు, పెద్దలు, ఇరువురి కుటుంబ సభ్యులు ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. వరకట్న నిషేధ చట్టం. (1961)ఏటా వరకట్న నిర్మూలన దినోత్సవాన్ని జరుపుకొంటుంటాం. వరకట్న నిషేధ చట్టంపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. 1961లో అమల్లోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం వివాహానికి ముందు కానీ, తరువాత కానీ వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం నేరం అవుతుంది. కట్నం డిమాండ్ చేసిన వారిని కఠినంగా శిక్షించే అవకాశాన్ని



మహిళలకు ఈ చట్టం కల్పిస్తోంది. పోక్సో చట్టం. (2012)ఈ చట్టం ప్రకారం పని చేసే ప్రదేశాల్లో పసి పిల్లలను, ఆడపిల్లలను లైంగిక వేధింపులకు గురి చేస్తే దాన్ని నియంత్రించే హక్కును కల్పించింది. దీనినే పోక్సో చట్టం అంటారు. గృహ హింస నిరోధక చట్టం. (2005)ప్రకారం ఇంట్లోని మహిళలపై జరిగే మానసిక, శారీరక దాడులు, హింస ను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది. ఈ చట్ట ప్రకారం మహిళలకు హాని కలిగించినా, భావోద్వేగపూరిత మాటలతో దూషించినా, వరకట్నం కోసం వేధించినా, ఆమె ఆస్తులను స్వాధీనపరచు కోవాలని ప్రయత్నించినా నేరం అవుతుంది. బాలికలు, స్త్రీల సంరక్షణకు మనోవర్తిని కూడా పొందవచ్చు. ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులు, న్యాయస్థానాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి న్యాయం పొందవచ్చు. నిర్భయ చట్టం. (2013)ఢిల్లీ లో జరిగిన సంఘటన నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ఆడపిల్లలు, మహిళలపై లైంగిక దాడులు, యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, హింస వంటి సంఘటనలు ఈ చట్టం పరిధి-లోకి వస్తాయి. ఈ చట్టం ప్రకారం కేసు నమోదు అయితే కఠినంగా శిక్షలు ఉంటాయి. హిందూ వారసత్వ చట్టం. (1956).. ఈ చట్టాన్ని ప్రభుత్వం మళ్లీ 2005 %-% 06 లో సవరించింది. ఆర్థిక సమానత్వాన్ని కల్పించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మహిళలకు తండ్రి ఆస్తి లో మగ పిల్లలతో పాటు సమాన వాటాను పొందే అవకాశం ఉంది. ప్రతి ఆడపిల్లకు జన్మాంతం ఆస్తిలో సమాన హక్కును కల్పించారు. బాలల న్యాయ పోషణ రక్షణ చట్టం. (2015) ఈ చట్టం ద్వారా బాలికలకు అవసరమైన రక్షణ, వసతి, పోషణ కల్పిస్తారు. మహిళలపై అసభ్య ప్రవర్తన నిరోధక చట్టం ఈ చట్టం ప్రకారం మహిళలను కించ పరిచేలా మాట్లాడినా, వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా శిక్షార్హులవుతారు. మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించేలా బొమ్మలు, ప్రదర్శనలు, రాతలు, నగ్న చిత్రాలు వంటివి ప్రదర్శించినా నేరం అవుతుంది. ఐపీసీ 509, 354 (ఏ,బీ,సీ,డీ) సెక్షన్ల ప్రకారం ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం నేరంగా పరిగణిస్తారు. ర్యాగింగ్ నిషేధ చట్టంఈ చట్టం అమలు లోకి వచ్చిన తరువాత విద్యా సంస్థల్లో ర్యాగింగ్ భూతం ఆట-కట్టించినట్లు అయింది. బాల, బాలికలను అనుచిత ప్రవర్తనలతో ర్యాగింగ్ చేసి వారిని ఇబ్బందులకు గురి చేయడం నేరం అవుతుంది. ఈ చట్టం విద్యాభ్యాసానికి అనువైన చక్కటి వాతావరణం కల్పించింది. న్యాయ సేవాధికార చట్టం. (1987) ఈ చట్టం ప్రకారం బాలికలందరూ న్యాయ%శ్రీ% సహాయం పొందటానికి అర్హులు. సమాన వేతన చట్టం1976 లో ఈ చట్టాన్ని చేశారు. దీని ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. లింగ వివక్ష ఆధారంగా స్త్రీ వేతనాలు తగ్గించడం నేరం అవుతుంది. ఒకే పనిని స్త్రీ, పురుషులు ఒకేలా చేస్తే ఇద్దరికి సమాన వేతనం కల్పించాలని ఈ చట్టం చెబుతోంది.

### ఓణీల అలంకరణ వేడుకకు హాజరైన...

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం జనవరి 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన అద్దంకి ముత్యాలరావు - జ్యోతి దంపతుల కుమార్తె రిషిత ఓ నీల అలంకరణ, కుమారుడు నాగచైతన్య పంచ కట్టు వేడుక కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఎక్కటి,సత్యనారాయణరెడ్డి , ఏనిక రవి, తెల్లం వీరభద్రం, రావులపల్లి నరసింహారావు, ఆవుల రవి, సామకూరి వెంకన్న, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్పీహెచ్ స్కూల్‌లో...

## జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు



**గన్నవరం జనవరి 24 సూర్య న్యూస్ :** గన్నవరం మండలం వీరపనేనిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ. వ్యాసరచన పోటీలు బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరమ్మ, అంగన్వాడి వర్కర్లు ఎం రమాదేవి, కే రాణి, పి అంజన, బిలక్ష్మి పాల్గొన్నారు.

### డ్రైవింగ్ టెస్ట్,వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్న

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ



**ఆలూరు జనవరి 24 సూర్య న్యూస్ :** సిఐటియు ఆలూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మిక సంఘం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈరోజు వివిధ గ్రామాల ఆటో కార్మికులు ఆలూరు బస్టాండ్ సెంటర్లో ఆటో స్టాండ్ను ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ఆ సంఘం జెండాను సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి జెండా ఆవిష్కరించారు అనంతరం ఆలూరు సిఐటియు పట్టణ కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఆటో కార్మిక సంఘం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా వ్యవస్థ ద్వారా బాగుపడ్డాయని కేంద్ర ప్రభుత్వం జీవో నెంబర్ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భారత న్యాయ సంహిత చట్టం వల్ల అనేకమంది డ్రైవర్లు జైలు పాలు అయ్యే పరిస్థితి నెలకొందని భారతీయ కార్యాలయాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అనేకమంది వాహన డ్రైవర్ల తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే సిఐటిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రమాణాత్మక కార్మిక వ్యతిరేక విధానాలపై మార్చి 24న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు మైన, ఆటో యూనియన్ నాయకులు సద్దాం,సుంకన్న,బీడి,శివ, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను ఆదుకోవాలి



**జగ్గయ్యపేట జనవరి24 సూర్య న్యూస్ :** గీత కార్మికులను ఆదుకోవాలని స్థానిక బీజేపీ నాయకులు శుక్రవారం జగ్గయ్యపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ సిఐ గురవ య్యకు వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ జగ్గయ్యపేట మండల అధ్యక్షులు తిరుపతి రావు ఆధ్వర్యంలో గురవయ్యను కలిసిన బీజేపీ నేతలు గీత కార్మికుల సమస్యలను పరిష్కారించాలని, గీత కార్మికులకు ఇచ్చే గుర్తింపు కార్డులను వెంటనే అందజేయాలని కోరారు. అలాగే తెలంగాణలో గీత కార్మికులకు ప్రభుత్వం ద్వారా సేఫ్టీ కిట్లు ఇస్తున్నారు అదేవిధంగా మనరాష్ట్రంలో కూడా గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల అధ్యక్షులు పగిడిపర్తి తిరుపతిరావు,పట్టణ అధ్యక్షులు యంపొంగు రాజా, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి భాను సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు షణ్ముఖ్,షేక్ సుభాని, సోమిశెట్టి కరుణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# వసతులు లేని ఎల్లార్తి స్కూల్ కాంప్లెక్స్ మాకొద్దు

### సులువాయి పాఠశాల సమస్యలను తెలిపిన తెదేపా నాయకులు,ఉపాధ్యాయులు

**హొళగుంద జనవరి 24 సూర్య న్యూస్:** మండలంలోని సులువాయి గ్రామంలోని పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ నుండి తొలగించి ఎల్లార్తి హై స్కూల్ కు స్కూల్ కాంప్లెక్స్ ను ఇవ్వడం పై అనాసక్తి చూపుతో వసతులు లేని ఎల్లార్తి స్కూల్ కాంప్లెక్స్ మాకొద్దంటూ గ్రామస్తులు,తెదేపా నాయకులు మరియు ఉపాధ్యాయులు శుక్రవారం కర్నూలులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యాశాఖ కమిషనర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుళువాయి ఉపాధ్యాయుడు సిద్ధప్ప,తెదేపా నాయకులు సులువాయి రాఘవేంద్ర,పెద్దహ్యాట ముద్దప్ప గౌడ్,సమ్మతగేరి సీతయ్య, ఉప్పర రమేష్, తదితరులు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు సులువాయి పాఠశాల ఉపాధ్యాయులను మరియు ఎస్ఎంసి చైర్మన్ తెలపకుండా తమ సొంత నిర్ణయాలతో సులువాయి పాఠశాలకు కాంప్లెక్స్ గా ఉన్న దానిని తీసివేసి, వసతులు లేని కేవలం మూడే మూడు గదులు ఉన్న ఎల్లార్తి హై స్కూల్ కు స్కూల్ కాంప్లెక్స్ ను మార్చటం పట్ల ఎద్దేవ చేశారు. తమ పాఠశాలలో గదులు ఉన్నాయని అంతేకాకుండా వసతులు సైతం ఉన్నాయని అందుకే స్కూల్ కాంప్లెక్స్ ను సుళువాయి హై స్కూల్ కే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సులువాయి గ్రామంలో పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు కేవలం 20 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని వాటికి బడ్జెట్ను అలాట్ చేసి బిల్లులను మంజూరు చేస్తే త్వరితగతిన నిర్మాణ పనులను చేపడతామని ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులుకు సైతం వినతిని సమర్పించారు. వారు మండల విద్యాధికారితో సంప్రదించి గ్రామస్తులు నాయకులు ఇచ్చిన వినతిని పరిశీలించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



## శ్రీ లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి శాంతి కళ్యాణం

**జగ్గయ్యపేట జనవరి 24 సూర్య న్యూస్ :** పట్టణంలోని నకాసి బజార్లో ఉన్న దుర్గ అమ్మవారి గుడి వద్ద శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల శాంతి కళ్యాణం



శనివారం సాయంత్రం ఏడు గంటలకు నిర్వహిస్తున్నట్లు రంగుల శ్రీను గురుస్వామి దీక్ష భక్త బృందం తెలియజేశారు. పట్టణంలోని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సకల సిరి సంపదలతో ఉండాలని, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల శాంతి కళ్యాణం రంగుల శ్రీను గురు స్వామి దీక్ష భక్తబృందం ఆధ్వర్యంలో జరుగుతుంది. పెనుగంచిప్రోలు ఆలయ అర్చకులు మర్రిబోయిన సూరి బాబు, మర్రిబోయిన ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు ఎన్ వి స్వామి రేపల్లె వారిచే భజన కార్యక్రమం ఉంటుంది. నియోజకవర్గం లోని దీక్ష స్వాములు, పట్టణ ప్రజలు అమ్మవారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. దీక్ష స్వాముల కోసం బిక్ష కూడా ఏర్పాటు చేసారు. అమ్మవారి కళ్యాణం కోసం ధనధాన్య వస్తురూపేనా ఎవరైనా సహాయం చేయదలుచుకుంటే రంగుల శ్రీను గురుస్వామి ఫోన్ నెంబర్ 9390125237 పై సంప్రదించాలని తెలియజేశారు.

### అంగన్వాడి సెంటర్ ని ఆకస్మికంగా...
## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**కృష్ణా బ్యూరో జనవరి 24సూర్య న్యూస్ :** కోడూరు మండలం లో పర్యటనలో భాగంగా శుక్రవారం ఉల్లిపా లెం అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించారు. పిల్లల అడ్మిన్సును, వంటశాల మంచి నీటి వసతి, గ్రోత్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ,స్వయంగా పిల్లల వెయిట్ ను పరిశీలించారు. రిజిస్టర్లు చూపించిన పేర్లు గల పిల్లలు లేకుండా అంగన్వాడీ సెంటర్లో వేరే పిల్లలు ఉండటంతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జడ్పీటీసి నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు

**- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బొజ్జమ్మ,జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి**

**హొళగుంద జనవరి 24 సూర్య న్యూస్:** జడ్పీటిసి నిధులతో ముద్దటమాగి గ్రామంలో 5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు జిల్లా



పరిషత్ వైస్ చైర్మన్ కురువ బొజ్జమ్మ, జిల్లా వైకాపా ఉపాధ్య క్షుడు ఎస్కే గిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ముదటమాగి గ్రామంలో ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆదేశాల మేరకు జడ్పీటిసి నిధులతో స్థానిక మారెమ్మ అవ్వ గుడి నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు సిసి రోడ్డుకు శుక్రవారం భూమి పూజను చేశామన్నారు. అంతేకాకుండా మరిన్ని అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేస్తామని గ్రామ అభివృద్ధి కోసం తమవంతుగా పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప మండల కన్వీనర్ షఫీవుల, ఈవోపిఆర్డి చక్రవర్తి నాయకులు సిద్ధప్ప ,గాదిలింగ, పంపన్న ,మల్లికార్జున, లక్ష్మన్న, వన్నూరప్ప, దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

### బాలికలకు శక్తివంతమైన
## భవిష్యత్తును నిర్మిందాం

**:డాక్టర్ చేవూరు చిన్న**

**కావలి జనవరి 24 సూర్య న్యూస్ :** దేశంలో బాలికలకు సమానావకాశాలను కల్పిస్తూ లింగ అసమానతలను రూపుమాపి బాలికలకు అందరం ప్రోత్సాహాన్ని కల్పిస్తూ



మనమందరం ప్రతినబూను కోవాలని డాక్టర్ చేవూరు చిన్న అన్నారు. కావలి పట్టణంలోని 12వ వార్డులో గల మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణంలో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చేవూరు చిన్న మాట్లాడుతూ బాలికల సంక్షేమం కోసం కృషి చేస్తూ,శక్తివంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మనమంతా కట్టుబడాలని, లింగ వివక్ష లేకుండా ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే సమాజాన్ని ఆవిష్కరించాలని ఆయన అన్నారు. మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు బి.సాయి కుమారి మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదివే నని బావి భారతం బాలికల చేతిలోనే ఉందని బాలికలు లేకుంటే భవిష్యత్తు అంధకారమేనని ఆమె అన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి కె.బిందు మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధి,భద్రత ఇవ్వడం,వారికి స్వేచ్ఛాయుత జీవితాన్ని అందించడం మనందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ విజయలత,విజయ్ కుమారి స్థానిక మహిళలు పాల్గొంటారు.

## చిలమత్తూరు నూతన ఇంచార్జ్ తహసీల్దార్‌గా వెంకటేష్

**చిలమత్తూరు జనవరి 24సూర్య న్యూస్ :** మండల నూతన తహసీల్దార్ గావెంకటేష్ శు క్రవారం బాధ్యత లును స్వీకరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ



హిందూపురం తహసిల్దార్గా ప్రస్తుతం కొనసాగుతున్నానని ఉన్నత అధికా రులు ఆదేశాలు అనుసరాం చిలమ త్తూరు ఇంచార్జి తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది అన్నారు, చట్టానికి అందరూ సమా నం అని కుల, మతాలకు, రాజకీయ లకు తలవంచే ప్రశక్తి లేదని మండలం లో ఎవరికి అటువంటి భూ సమస్య లు ఉంటే నేరుగా కార్యాలయం లో తన గది లో కి నేరుగా రావచ్చని అందరికి అందుబాటులో ఉంటానని సలహాలు చూచనలు ఇస్తామని తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి : సీఐ. వెంకటరామిరెడ్డి

**ప్యాపిలి జనవరి 24 సూర్య న్యూస్ :** ప్రతీ ద్విచక్ర వాహనదారుడు ట్రాఫిక్- రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాలను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ప్యాపిలి పోలీస్ స్టేషన్ నుండి సీఐ వెంకటరామిరెడ్డి అధ్యర్యంలో ప్యాపిలి ఎస్సై మధుసూదన్, జలదుర్గం ఎస్సై నాగార్జున, రాచర్ల ఎస్సై లక్ష్మణ్ రావ్ లు హెల్మెట్ పై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో



మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు చేసే చిన్నపాటి తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతూ , ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. వాహనదారులు క్షేమంగా గమ్యస్థానానికి చేరేందుకే రోడ్డు నిబంధనలు అమలు చేస్తున్నా మని, వాటిని ఉల్లంఘించి ఇబ్బందులు పడవద్దని చెప్పారుఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిటాల రవి20 వర్ధంతి ఘన నివాళులు

**గుంతకల్లు జనవరి 24 సూర్య న్యూస్ :** పట్టణము నందు కసాపురం రోడ్డు నందు ఉన్న పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకుడు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా



ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి తీరని లోటు పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భూస్వాములు ఫ్యాక్షనిస్టులను ఎదిరించి ప్రజలకు విముక్తి కలిగించిన నాయకుడు పరిటాల రవీంద్ర.నాడు ఎన్టీ రామారావు, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఉన్న నాయకుడు వ్యక్తి ఆయన భూస్వాములు ఫ్యాక్షనిస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రల వల్ల 2005 జనవరి 24న ఆయన హత్య చేయబడ్డారు. కావున ఆ మహానీయుని స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటిస్తూ నివాళులు అర్పించడం జరిగింది. పరిటాల రవీంద్ర మరణం తర్వాత తెలుగుదేశం పార్టీ, అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పరిటాల కుటుంబ సభ్యులకు పరిటాల రవీంద్ర సతీమణి సునీతమ్మను ఎమ్మెల్యేను చేసి మరియు మంత్రిని కూడా చేయడం జరిగింది.అని గుమ్మనూరు నారాయణస్వామి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండర ఆనంద్ , తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా. బి.ఎస్ కృష్ణారెడ్డి, పత్తి హిమబిందు, మస్తానప్ప , ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ , మరియు టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీత రాములా పూజలో వైసీపీ నాయకులు




**చిలమత్తూరు జనవరి 24సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పలగలపల్లి పంచాయతీ (గ్రామంలో) నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారాముల మూలవిరాట్ ప్రతిష్టాపన మరియు కల్యాణోత్సవంలో శు క్రవారం హిందూపురం వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి, చిలమత్తూరు ఏం. పి. పి. వి ఎస్. పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి,సర్పంచ్ శంకర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శవాసప్పా స్వామి ఉరుసు

### భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పాటు

**తుగ్గలి జనవరి 24సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శవాసప్పా స్వామి ఉరుసును శుక్రవారం రోజున నిర్వాహకులు,గ్రామ పెద్దలు,ప్రజల



సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం రోజున స్వామివారికి గంధం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున షంషేర్,ఆదివారం రోజున జియారత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. శవాసప్ప స్వామి ఉరుసు మహోత్సవానికి విచ్చేయు భక్తుల కొరకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ రంగమ్మ,సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతి లు తెలియజేశారు. భక్తులు శవాసప్ప దర్గా నందు స్వామిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఉరుసు వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై జయ శేఖర్ గౌడ్ తమ పోలీసులతో కలిసి ప్రతిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

### వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న
## కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్

**ఆత్రేయపురం జనవరి 24సూర్య న్యూస్ :** వాడపల్లి ఏడువారాల వెంకన్న వెంకటేశ్వర స్వామిని కాకినాడ జిల్లాఎస్పీ దర్శించుకు న్నారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడు శనివారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే



కలియుగ దైవంగా పిలవబడుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామిని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ కుటుంబ సమిత వచ్చి దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ అర్చక స్వాములతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి చిత్రపట నుంచి సత్కరించారు.

### నియోజకవర్గం వైఎస్ఆర్సిపి వాలంటరీ విభాగం
## అధ్యక్షులుగా వాల్మీకి పవన్

**గుంతకల్లు జనవరి 24 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి వాలంటరీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులుగా వాల్మీకి పవన్ కుమార్ నియమితులయ్యారు. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. పవన్ మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డికి అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి కి గుంతకల్లు నియోజకవర్గం మాజీ



ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి కి గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకురాలు అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి కి అనంతపురం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సిబి మంజునాథరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

### జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా
## దొరసాని పల్లెలో ర్యాలీ

**ప్రొద్దుటూరు జనవరి 24 సూర్య న్యూస్ :** ఆడపిల్ల ను పుట్టనిద్దాం వారికి భద్రత స్వేచ్ఛా జీవితాన్ని అందిద్దాం అని ఈరోజు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల దొరసాని పల్లె నందు జరిగిన ర్యాలీ, అవగాహన, ఈ సందర్భంగా కామనూరు పి హె చ్ సీ వైద్యాధి కారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహలు చేసు కోరాదు, అందరు ఉన్నత విద్య ను అభ్య




శించాలని మంచి ఆరోగ్య అలవాట్లను పాటించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ధనలక్ష్మి ఉపాధ్యాయులు లక్ష్మి రెడ్డి సూపర్ వైజర్ చంద్ర కళ బి ఎ వర ప్రసాద్ సీ హె చ్ ఓ దివ్య లక్ష్మి ఆరోగ్య కార్యకర్త సుప్రజ అంగన్వాడీ టీచర్ ఉమాదేవి ఆశా కార్యకర్తలు లక్ష్మి దేవి సుజాత పుష్ప పాల్గొన్నారు.

# ఎస్సి కులాలు ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధి చెందాలి

### కమ్యూనిటీ భవనంకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు జనవరి 24 సూర్య న్యూస్:** ఎస్సిలోని 59 కులాలు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుట్టమల్లారం గ్రామపంచాయితీ పరిధిలో గల రైతు వేదిక సమీపంలో ఎస్సి కమ్యూనిటీ భవన్ కు శంఖుస్థాపన చేశారు.





అనంతరం సామాజిక సంఘాలు ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకే ఆదర్శమని కొనియాడారు. ఆయన కల్పించిన హక్కుల వలన ఈ రోజు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నామని గుర్తు చేశారు. రిజర్వేషన్ల వలనే మీ ముందు ఎమ్మెల్యే గా మాట్లాడు తున్నానని తెలిపారు. ఈ దేశం అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అలాగే భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని తెలియజేశారు. ఎస్సీ భవన నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని, అవసరమైతే ఎక్కువ నిధులు వెచ్చించి సుందరంగా తీర్చిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే సింగరేణి సంస్థ ఈ ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజా శ్రేయస్సుకు ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయం అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సింగరేణి విస్తరణకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఏఈ రామారావు, ఏరియా జీఎం దుర్గం రామచందర్, సింగరేణి అధికారులు, ఎస్సి సామాజిక సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ప్రొద్దుటూరు జనవరి 24 సూర్య న్యూస్ :** సైనికులు,మాజీ సైనికులు మరియు వీర నారీమణులకు, వారి కుటుంబ సభ్యులకు 76 వ గణతంత్ర దినోత్సవము శుభాకాంక్షలు. 26న జండా వందన కార్యక్ర మము ప్రతి సంవత్సరము మాది రిగానే ఈ సంవత్సరము కూడ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండు ప్రొద్దుటురు నందు డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రోద్దుటురు డివిజన్ తరుపున జండా వందన కార్యక్రమము నిర్వహిస్తున్నాము ప్రొద్దుటూరు డివిజను మాజీ సైనికులు మరియు వీర నారీమణులు అందరు ఆదివారం ఉదయము 7.30 గంటలకు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండు కు చేరుకొని కార్యక్రమము విజయవంతము చేయవలసిందిగా ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంఘం ప్రెసిడెంట్ నేట్ల బాల వీరారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అరికేర ఫీల్డ్ అసిస్టెంట్ హత్య కేసులో దుండగులను శిక్షించాలి

**ఆలూరు(రూరల్ ), జనవరి 24 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు



చేసి కఠినంగా శిక్షించాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న డిమాండ్ చేశారు. హత్యా సంస్కృతికి మళ్లీ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సరికాదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం ఏకంగా హత్య చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అలాగే కేవలం ఒక్క చిన్న ఉద్యోగం కోసం ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే, గ్రామాల్లో మళ్లీ ఫ్యాక్షన్ సంస్కృతికి నాంది పలికినట్లు అవుతుందని, చిగురు లోనే ఇలాంటి సంస్కృతికి ఎవరు బలికాకుండా పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి దుండగులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా జూనియర్ కళాశాల మైదానం..!

### కలెక్టర్ సూచించిన పోలీసుల చర్యలు శూన్యం.!

**కాకినాడ బ్యూరో /సామర్లకోట జనవరి 24 సూర్య న్యూస్** సామర్లకోట జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారింది. మందుబాబులు మందు



తాగి ఖాళీ సీసాలు, ఆహార పదార్థాల వ్యర్థాలు పడేసి వెళు తున్నారు. మందు సీసాలు పగిలి పోవడంతో ఉదయం, సాయంత్రం మైదానంలో వాకింగ్ వారికి మరియు మైదానంలో పలు క్రీడలు ఆడుకునే పలువురికి సీసాలు పెంకులు గుచ్చుకుని గాయాలు పాలవుతున్నారు. రాత్రి అయితే చాలు జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో బైక్ లపై వచ్చి మద్యం తాగు తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ సైతం కళాశాల మైదానంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని బహిరంగంగా పలువురికి వార్నింగ్ ఇచ్చిన అసాంఘిక కార్యక్రమాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని స్థానిక పోలీసులు క్రీడా మైదానంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల పట్ల చర్యలు చేపట్టడం లేదని పలువురు నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ మరియు మందు,గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించే వారిపై పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుని వారి ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన ప్రధాన పౌర హక్కు ఓటు

### - కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ

**హొళగుంద జనవరి 24 సూర్య న్యూస్:** రాజ్యాంగం ద్వారా ప్రజలు పొందిన ప్రధాన హక్కు ఓటు అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. ఈ



సందర్భంగా శుక్రవారం కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవిన్యూ ఆర్ ఐ ముకుందరావు,




వీఆర్వో ఈరన్న, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దేశ రాజకీయాన్ని శాసించే హక్కు ఓటుకు మాత్రమే ఉంటుందని అలాంటి ఓటును ఏ ఒక్కరూ డబ్బుకు అమ్ముకోకుండా రాష్ట్ర రాజకీయాలనే మార్పు చేసేందుకు ఓటును వినియోగించాలని సూచించారు. అంతేకాకుండా ఓటు యొక్క ప్రాధాన్యతను ఆవశ్యకతను విలువలను తెలియజేస్తూ భవిష్యత్తులో ఓటర్లుగా మారే విద్యార్థుల చేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందము విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఓటును ఆయుధంగా వాడుదాం - రెవిన్యూ డీటీ నిజాముద్దీన్**

ప్రజలు ఓటు హక్కును ఆయుధంగా వాడుకోవాలని రెవిన్యూ డిటి నిజాముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వీఆర్వోలు, సిబ్బంది, ప్రజలతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞను చేయించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ విఆర్వోలు సురంజి, నాగరాజు దామోదరం లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రహల్లాద, వీఆర్ఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

### మహాసభల నగారా మ్రోగించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

**నెల్లూరు జనవరి 24 సూర్య న్యూస్ :** మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం









నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో రెడ్ డ్రెస్ వాలంటీర్ల భారీ కవాతును నెల్లూరు లో ని వి.ఆర్.సి గ్రౌండ్స్ నుండి అంబేద్కర్ విగ్రహం, గాంధీ బొమ్మ మీదుగా భారీ కవాతు శుక్రవారం చేపట్టారు. రాజకీయాలలో యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మహాసభలలో చర్చ జరగనున్నాయన్నారు. అనేక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన సింహపురి గడ్డపై నుండి భవిష్యత్ పోరాటాలకు మహాసభలలో రూపకల్పన చేయడం జరుగుతుంది అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలందరూ మహాసభలలో అధిక సంఖ్యలో భాగస్వాములయ్యి జయప్రదం చేయమని సిపిఎం నేతల విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో విఆర్సి గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం, గాంధీ బొమ్మ మీదుగా భారీ రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతును మరియు మహాసభల నగారా మోగించారు. అనంతరం మహాసభల నగరాన్ని మ్రోగించి మహాసభల వైభవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు సింహపురి గడ్డపై నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింహపురి గడ్డ అనేక ప్రజా ఉద్యమాలకు పురుడు పోసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలిచినదని అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన సింహపురిపై ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. యువత మహిళలు అధిక సంఖ్యలో మహాసభలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఉపయోగపడే ఒక ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని,ప్రజా పోరాటాలను మహాసభలలో చర్చించి రూపొందించబోతు న్నామని అన్నారు. నెల్లూరు జిల్లాలో వ్యవసాయ,కార్మిక, రైతాంగ కార్మిక పోరాటాలు అనేక సామాజిక ఉద్యమాలు సిపిఎం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి మహాప్రదర్శన వి ఆర్ సి గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎర్ర దండు నెల్లూరు ట్రంకు రోడ్డులో కదం తొక్కుతుంటే ప్రజలందరూ ఆకర్షణీయంగా తిలకించారు. ఎర్రజెండా అభివృద్ధి కావాలని ప్రజా ఉద్యమాలు పెరగాలని అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని మాట్లాడుకు న్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, అజయ్ కుమార్, గోపాల్, కార్యదర్శివర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు,షేక్. మస్తాన్ బీ,పి.సూర్య నారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,షేక్ రషీద్,మూలం ప్రసాద్, కత్తి పద్మ, ఎం.చిరంజీవి, కె.చెంగయ్య, కె.ఏమేలు, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆవుల పెంచలయ్య, షేక్.జాఫర్,పి. వేణు, శాఖా కార్యదర్శులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడవలూరు మండలంలో వైసిపి ధర్నా

**కొడవలూరు జనవరి 24 సూర్య న్యూస్ :** కొడవలూరు మండలం కొడవలూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ర్యాలీ ధర్నా నిర్వహించిన వైసిపి నాయకులు. వైఎస్ఆర్సిపి ప్రతినిధులపై



కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం తీరుపై నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పెట్రోల్ బంక్ వద్ద నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కొడవలూరు మండల కేంద్రంలో స్థానికంగా ఉన్న సమస్యల మీద నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించాము. ఈ చిన్న కార్యక్రమం ఒక మండల పరిషత్ కార్యానికి వెళ్లి వినతి పత్రం ఇచ్చేదిలే అనుకున్నాను. ఇంత పెద్దఎత్తున జనం వచ్చారంటే ప్రసన్న అన్న క్రేజ్ పెరిగింది. ప్రసన్న అన్న విలువ అర్థమైంది. అయ్యో మనం పోగొట్టుకున్నామని బాధ ప్రజల్లో ఉండబట్టే ఈరోజు ఇంత పెద్ద ఎత్తున సమీకరణ జరిగింది. ఇంత దారుణమైన ప్రభుత్వం ఇంత దరిద్రపు పరిపాలన ఆంధ్ర రాష్ట్రంలో చూడలేదు నెంబర్ వన్ కోవూరులో ఉందని అంటున్నారు దేంట్లో అంటే అభివృద్ధిలో కాదు అవినీతి అక్రమలలో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానం కోవూరు దక్కించుకుందిచంద్రబాబు నాయుడు ఆయన మంత్రివర్గం చెప్పినట్టు నీకు 15 వేలు నీకు 18 వేలు ఎటు పోయాయో తెలియదు. సంక్రాంతి కానుకన్నాడు రంజాన్ తోఫా అన్నాడు క్రిస్మస్ కానుక అన్నాడు నేను వచ్చిన తర్వాత ఇస్తానన్నాడు అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబుకు ఏమీ గుర్తు రావడం లేదు సర్పంచులను ప్రజా ప్రతినిధులుగా ఉండండి అంటే అధికారంలో వచ్చిన తర్వాత సర్పంచ్లకు చెక్కు పవర్ రద్దు చేయడంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు మానుకోవాలి

**అశ్వాపురం జనవరి 24 సూర్య న్యూస్:** మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు ఓరుగంటి రమేష్ మాట్లాడుతూ నీ ప్రభుత్వంలో ఏనాడైనా సభలో పెట్టి అర్హుల లిస్టు విడుదల చేసిన సందర్భాలు లేవు, నాడు పథకాలను బిఆర్ఎస్ నాయకులు అనుభవించి, నేడు ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో విషం చిమ్ముతున్నారు. గత పది సంవత్సరాల కాలంలో మీరు ఇవ్వని రేషన్ కార్డులు ఇండ్లు మేము ఇస్తున్నాం, గతంలో ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే, అర్హుల అందరికీ పథకాలు అందిస్తాం, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్లు లిస్ట్ ఫైనల్ కాదు, అది ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల లిస్ట్ మాత్రమే, లిస్టులో పేరు రాని వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆ లిస్టులో వచ్చిన అట్టడుగు బీదరికంగా ఉన్న వారిని, వికలాంగులను, యువ ఇతంతువులను, ఒంటరి మహిళలను, స్థలం ఉండి కనీస నివాస ఏగ్యంలేని నిరుపేదలకు మాత్రమే మొదట విడతలో ఇల్లు కేటాయించడం జరుగుతుంది అన్నారు. దేశంలోనే మొదటిసారిగా రైతు కూలీలకు 12000 రూపాయలు ఇవ్వడం చరిత్రత్మక నిర్ణయమని చెబుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కవులు రైతులు కన్యాయం చేసిందని, ఈనెల 26వ తారీకు నుంచి భూమిలేని కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## గోగులమ్మకు జలాభిషేకం

**పెదపూడి జనవరి 24సూర్య న్యూస్:** మండలం లో గొల్లలమామిడాడ సంత మార్కెట్లో కొలువై ఉన్న గోగులమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారము ఉదయం జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ కమిటీ చైర్మన్ కడిమి వీర వెంకట మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 28వ తేది మంగళవారం ఉదయం10 గంటలకు అమ్మవారికి జాతర మహొత్సవాన్ని,29వ తేది బుధవారం నైవేద్యాలు, మొక్కుబడ్లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలోభక్తులు గ్రామస్తులందరూ భాగస్వామిలై అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కొవ్వూరి,ద్వారంపూడి,కడిమి వారు జాతరకుఏర్పాటు పూర్తి చేశారనిఆలయ కమిటీ చైర్మన్ కడిమి వీర వెంకట మురళీకృష్ణ అన్నారు.



## శ్రీశైలం పోలీస్ స్టేషన్‌లో... క్లీన్ అండ్ గ్రీన్ : సీఐ ప్రసాదరావు

**శ్రీశైలం జనవరి 24 సూర్య న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శ్రీశైలం పోలీస్ స్టేషన్లో శు క్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సీఐ జి.ప్రసాదరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శు భ్రత పాటించటంతో పాటు చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరమన్నారు. పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలను శుభ్రం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులను పరామర్శించిన టిడిపి యువగళం నాయకులు

**తాళ్ళపూడి జనవరి 24 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న వేగేశ్వరపురం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వేంపా నాగేశ్వరరావు సతీమణి ఇటీవల మరణించటం జరిగింది ఈ సందర్భంగా గురువారం నాడు వాళ్ళ కుటంబాన్ని తాళ్లపూడి మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వెళ్లి పరమర్శించటం జరిగింది ఆయన్ని చూడగానే సీనియర్ నాయకులు అంటే ఇలానే ఉంటారేమో అనిపించింది ప్రతి ఫోటో కూడా అతన్ని కష్టాన్ని ,మరియు అతని అభిమానాన్ని నాయకులతో అతనికి ఉన్న అనుబంధాన్ని తెలుపుతుంది ఆయన్ని ఆయన పార్టీ పట్ల అభిమానాన్ని చూస్తుంటే ఇప్పుడు మమ్మల్ని మేము చూసుకున్నట్లు ఉంది నాగేశ్వరరావు మా మనిషి ఎప్పుడైనా అతనికి నేను చేస్తానులే అని నాయకులు,మా నాయకులను ఎప్పుడైన నేను అడగవచ్చు అని మా నాయకులు దగ్గర నాకు ఏంటి అని నాగేశ్వరావు ఇలా ఒకరి మీద ఒకరికి నమ్మకం



తో రాజకీయం చేశారు కానీ రాను రాను రాజకీయాలు స్వార్థపు రంగులు పులుముకున్నాయి నాయకత్వాలు మారాయి, ఎవరికినచ్చినవారు వారి పల్లకీలు మోసి ఇలాంటి సీనియర్ నాయకుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు యుక్త వయసులో ఎవరైన నాకేంటి అంటూ పార్టీ జెండా పట్టుకుని తిరిగే ఓ యువత మనం ఏమి ఆడకపోతే పార్టీ నే కాదు నాయకులు కూడా ఏమి చెయ్యరు అని అర్థమయ్యింది ఇప్పటికైన వేంపా నాగేశ్వర్రావు లాంటి నిస్వార్థమైన వ్యక్తులను గుర్తించి అన్ని రకాలుగా అలాంటి వారికి అండగా నిలబడండి అని మరియుపెద్దేవం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిగిరిపల్లి కనకరత్నం సోదరులు తిగిరిపల్లి అబ్బులు ఇటీవల మరణించటం జరిగింది ఈయన పెద్దేవం గ్రామ పంచాయితీలో మూడో వార్డ్ నెంబర్ గా గతంలో చెయ్యటం జరిగింది కనుక గురువారం నాడు ఆయన కుటంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన తాళ్లపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేబుల్ వ్యవస్థకు జీవం పోస్తున్న
# రాష్ట్ర ప్రభుత్వం

**మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవీరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం.**



**ఆలమూరు జనవరి 24సూర్య న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా కేబుల్ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించ బోతున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబుల్ ఆపరేటర్లందరూ రుణపడి ఉంటామని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ పేర్కొన్నారు. మండల పరిధి నర్సిపూడిలో జరిగిన సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పసలపూడి సీతారామయ్య మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల పై ఉన్న రూ.100 కోట్లు పెనాల్టీలను రద్దుచేసి, ప్రతి నెల సెటాప్ బాక్స్ పై వసూలు చేస్తున్న రూ. 59 ల అద్దె విధానాన్ని ఉపసంహరిస్తున్నట్లు వారు ప్రకటించడం వెంటిలేటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోసినట్లే అవుతుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలోని కేబుల్ వ్యవస్థకు పూర్వ వైభవం ప్రారంభమైందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అంచలంచలుగా సెటప్ బాక్స్ లను కేబుల్ ఆపరేటర్లకు అందజేయనున్నట్లు ప్రకటించడం శుభదాయకమని, ఇక రాష్ట్రంలో కేబుల్ వ్యవస్థకు మంచి రోజులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషివల్లే ఏపీ ఫైబర్ పునర్జీవం పోసుకుంటుందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్ అధ్యక్షుడు మద్దిరెడ్డి మాణిక్యాలరావు, వంటిపల్లి సురేష్, మల్యాల శ్రీనివాస్, దియ్యన పెదకాపు, చెల్లబోయిన నాగేశ్వరరావు, ఈతా పెదకాపు, దూలం ప్రవీణ్, గుత్తుల రాజు పాల్గొన్నారు.

## జల్లేరు జలాశయంలో చేప పిల్లలు విడుదల చేసిన
# శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**పోలవరం జనవరి 24 సూర్య న్యూస్** బుట్టాయిగూడెం మండలం గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలో సుమారు లక్ష చేప పిల్లలు ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు, itda ప్రాజెక్ట్ ఆఫీసర్, RDO, ఫిషరీస్ Ad,Mro, చేప పిల్లలను జలాశయంలోకి విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరటం సాయి, కార్యదర్శి గడ్డ మునుగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు, గ్రామ సర్పంచ్, NDA కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ద్వారపురెడ్డి



**పార్వతీపురం జనవరి 24 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ కు పార్వతీపురం మన్యం జిల్లా భాజపా అధ్యక్షలు ద్వారపురెడ్డి శ్రీనివాసు రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం కలెక్టర్ ను తన ఛాంబర్ లో కలిసి పూల మొక్కను అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా పార్వతీపురం పట్టణ ప్రెసిడెంట్ వలిరెడ్డి. పార్వతి, గరుగుబిల్లి మండల అధ్యక్షులు పెద్దింటి .అశోక్ , వైస్ ప్రెసిడెంట్ కే .యం డిల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవలె ద్వారపరెడ్డి శ్రీనివాసరావు రెండోసారి పార్వతీపురం మన్యం జిల్లా భాజపా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే..

## కడప జిల్లా నూతన ఎస్పీగా...
# బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్



**కడప జనవరి 24 సూర్య న్యూస్:** కడప జిల్లా నూతన ఎస్పీగా అశోక్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ పనిచేస్తున్న పూర్వపు ఎస్పీ హర్షవర్ధన్ రాజును చాలా రోజుల కింద బదిలే చేయడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కొనసాగుతూ వచ్చారు. తాజాగా ఎస్పీగా నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటాం, అలాగే సైబర్ క్రైమ్ అదుపుకు కఠిన చర్యలు చేపడతామని తప్పు చేసిన వారికి తప్పు చేయని వారికి మధ్య తేడా ఏంటో చెప్పేలా పోలీసింగ్ ఉంటుంది, తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్పి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రాష్ట్ర డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అజూర్ పవర్ కంపెనీ దాతృత్వం

**వేములపాడు లో ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణం**



**యాడికి జనవరి 24 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను ప్రారంభించడం జరిగినది.ఈ ప్రారంభ కార్యక్రమంలో అజూర్ పవర్ సి ఎస్ ఆర్ డ్రీమ్ సభ్యులు మాన్సీ మిశ్రా,గోపి భరత్ కుమార్ రెడ్డి,అమృత్, చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. సి ఎస్ ఆర్ యాక్టివిటీలో భాగంగా అజూర్ పవర్ కంపెనీ వాళ్ళు పాఠశాలలో అదనపు తరగతి గదులతో పాటు ఐరన్ గ్రిల్, విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఫర్నిచర్, గ్రీన్ బోర్డ్స్,టాయిలెట్స్ ఇలా మరెన్నో సదుపాయాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎం కాశప్ప,గ్రామ సర్పంచ్ ఓంకారమ్మ, గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎం కాశప్ప మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలను మన పాఠశాలలో చేర్పించాలని అప్పుడే ఈ అభివృద్ధికి సార్థకత ఉంటుందని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ 30 లక్షల రూపాయలు ఖర్చుచేసిన అజూర్ పవర్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అజూర్ పవర్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి



**కాకినాడ బ్యూరో జనవరి 24సూర్య న్యూస్ :** గ్రామీణఉపాధి హామీ పనులలో రాజకీయ జోక్యాన్ని నివారించాలిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ వలసలు నివారించాలని జిల్లా కలెక్టర్ కు బి కె ఎం యు వినతి జిల్లా లో వలసలు లేవు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలసలు పోతున్నారని దీని వెంటనే నివారించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కాకినాడలో ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని వలసలు నివారించే ప్రయత్నం చేయాలని ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 700 రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జాబ్ కార్డు తో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలని మధు కోరారు. పెండింగ్ బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని ఉపాధి హామీల్లో రాజకీయ జోక్యాన్ని ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయం నివారించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామాలు వదిలి వలస వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాలని చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పరిస్థితులు ఏర్పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు యువతి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాది అవకాశాలు పుష్కలంగా పెరిగితాయని వలసల నివారణకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కూటమి ప్రభుత్వంలో అధికారంలో వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశవరపు అప్పలరాజు, పప్పు ఆదినారాయణ సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రాజు ,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన మృతదేహాన్ని మృతి చెందిన
# కుటుంబ సభ్యులకు అందచేత



**కొవ్వూరు/చాగల్లు జనవరి 24 సూర్య న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలోనితణుకు మండలం ఏలేటి పాడుకి చెందిన వీరవల్లి శ్రీనివాస్ కుటుంబం యూఏఈ లోని దుబాయి లో వ్యాపారం నిర్వహిస్తున్నారు అతని 2 వ కుమారుడు వీరవల్లి సత్యమూర్తి (25) సముద్ర స్నానానికి వెళ్లి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లుగా నాలుగు రోజుల తరువాత బాడీ సముద్రం కనుగొని దుబాయి పోలీసులు నిర్ధారించి బుధవారం కుటుంబ సభ్యలకు అందజేసారు బాడీని ఆంధ్రప్రదేశ్ లోని సొంత గ్రామానికి పంపడానికి కొవ్వూరు నియోజకవర్గం లోని చాగల్లు గ్రామనికి చెందిన ఎన్నారై %ఖారాజు% టిడిపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాజా రవి కిరణ్ సహకారాన్ని కోరాగా వెంటనే స్పందించి అమరావతిలో ప్రభుత్వంతోను ఎన్ఆర్ఐ కార్యాలయంలోని కార్యదర్శి చప్పిడి రాజశేఖర్ తో సంప్రదించి 24 గంటల వ్యవది లో దుబాయ్ నుండి హైదరాబాదు అక్కడినుండి ప్రభుత్వం తో అంబులెన్స్ ఏర్పాటు చేయించి గురువారం ఉదయం స్వగృహం ఏలేటిపాడు గ్రామనికి బాడీని చేర్పించారు.ఈ కార్యక్రమంకు సహకరంచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు ఎన్నారై టిడిపి కార్యాలయ ఏజెంట్ , రాజారవికిరణ్ కి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**



**శ్రీశైలం ప్రాజెక్ట్ జనవరి 24 సూర్య న్యూస్** రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలను కల్పించను న్నట్లు రెండవ రోజు సున్నిపెంటలో అంతర్గత సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ముందుగా రిక్షా కాలనీ, బేతస్త చర్చి దగ్గర,రెండవ వార్డు రామకృష్ణ లైన్ లో అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలను నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈయన వెంట తెలుగుదేశం నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, వై. యుగంధర్ రెడ్డి, ఖాతా రామిరెడ్డి, రూపస్, మీసీగా శీను, ఉమామహేశ్వరరావు ప్రవీణ్ తేజ, గుండయ్య యాదవ్, మైలా శీను మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వశతులు ఉన్నాయి
# అందరూ ఉపయోగించుకోండి



**పామిడి జనవరి 23 సూర్య న్యూస్** ప్రభుత్వ అస్పత్రి లో అరుదయినా శస్త్ర చికిత్స విజయవంతం చేసిన ప్రభుత్వ డాక్టర్ లు మెరిగిన వైద్యం చేస్తూ అందరికీ ఉపయోగపడుతుంది అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వ అస్పత్రి సూపరడెంట్ డాక్టర్ శివ కార్తికేయ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ముప్పై పడకల అస్పత్రి లో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కమలాదర్ ఆధ్వర్యంలో పేసెంట్ తిరుమలేసు కు దెర్మాయిడ్ సిస్ట్ ఆపరేషన్ చేశారు గంటల వ్యవధి లో విజయవంతం చేశారు.కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, మాట్లాడుతూ పామిడి అస్పత్రి లో అన్ని వసతులు ఉన్నాయి మంచి డాక్టర్స్ ఉన్నారు. ప్రజలు డాక్టర్స్ సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్బంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్ పూజారి లక్ష్మీదేవి, మత్తు నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర, హెడ్ నర్స్ శివకుమారి, ఓ టి అసిస్టెంట్ ఆంజనప్ప, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ జేఏసిలో ఎమ్మెల్యే సత్యానందరావు





**ఆత్రేయపురం జనవరి 24 సూర్య న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో జరిగిన కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మొదటి వార్షికోత్సవ సమావేశానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు .సమావేశం అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావుకు జేఏసి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, ముళ్లపూడి భాస్కరరావు,కోనాల అంబేద్కర్,చిక్కాల సత్యప్రసాద్,పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఇంగలదహాల్ హైస్కూల్ ను స్కూల్ కాంప్లెక్స్ కొనసాగించాలంటూ**

## విద్యా శాఖ కమిషన్,డిఈఓ లకు వినతిపత్రం అందజేత



**హొళగుంద జనవరి 24 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఇంగలదహాల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యొక్క కాంప్లెక్స్ ను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ కర్నూలుకు విచ్చేసిన రాష్ట్ర విద్యా కమిషనర్ సురేష్ కు మరియు జిల్లా విద్యా శాఖ అధికారి శ్యాముల్ పాల్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ గ్రామ ఎంపీటీసీ మల్లికార్జున, ఇంగలదహాల్ సర్పంచ్ భర్త వెంకటరామిరెడ్డి గ్రామ పెద్దలు శ్రీకాంత్ రెడ్డి స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఉరుకుందు యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాఠశాల యొక్క స్థితి గతులను విద్యా కమిషన్ కు విన్నవించారు.స్పందించిన విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ల విషయాలను పరిశీలించి అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కాంప్లెక్స్ ల తొలగింపు పునఃపరిశీలన చేస్తామని,తదుపరి విచారణ చేసి కాంప్లెక్స్ లను ఏర్పాటు చేసేలా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంగలదహాల్,ఎం.డి.హళ్లి,పెద్ద గోనెహాల్ గ్రామ పెద్దలు యూత్ సభ్యులు విరేష్, శేఖర్,సుభన్, హనుమంతు,రాజు,పంపాపతి, మల్లికార్జున, ఇబ్రహీం, శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహనీయుడు పరిటాల రవీంద్ర

**కార్యకర్తకు భరోసా కల్పించిన పరిటాల రవీంద్ర**



**పామిడి జనవరి 23 సూర్య న్యూస్** పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పామిడి కూటమినేతలు నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాలకు పెద్ద దిక్కుగా ఉండి ఎన్నో విధాలుగా సహాయపడ్డారని ఆయన లేని లోటు పార్టీకి స్పష్టంగా కనిపిస్తుందని ఎక్కడ అన్యాయం ఉంటే అక్కడ తాను ప్రజల పక్షాన నిలిచేవారని మళ్లీ అటువంటి నాయకుడు పుట్టబోరని కూడా కూటమినేతలు స్పష్టం చేశారు ఎందుకంటే గతంలో తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణం ఉన్నంత వరకు పనిచేసే తెలుగుదేశం పార్టీని లోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎదురులేని నాయకుడిగా నిలబడి గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతి బయటపెట్టి ఎంతో మంది రౌడీలకు ఎదురు నిలబడిన మహానుభావుడు పరిటాల రవీంద్ర అంటే మరణం లేని మహనీయుడని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్ చౌదరి, , జింకల సంజీవ,అప్పన్నగారి కుమార్,కాయల మహేష్, బొమ్మ మోహన్, ఓబులాపురం వెంకటేష్,వడ్డే శివ, నల్లబోతుల శీనా, కత్రిమల మధు,రమణ,శివ అభిరామ్, అంజి, దాసు, శ్రీనివాసులు,ఖాదర్,రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## అనంతపురం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**గుంతకల్లు జనవరి 24 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణం 32 వ వార్డు గుంతకల్లు నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షులు వాల్మీకి పవన్ కుమార్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన వై.నైరుతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ అనంతపురం వైఎస్సార్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఉరవకొండ ఎమ్మెల్సీ శివరాం రెడ్డి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి , వైఎస్సా ర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , మరియు వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్సిపి పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని నైరుతి రెడ్డి తెలియజేశారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా వై.నైరుతి రెడ్డి ఎన్నికైనందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

### టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చి ఉంటే

# ఈరోజు ఈ పరిస్థితి ఉండేది కాదు

**మీ ప్రభుత్వంలో ఏనాడైనా ఎలా గ్రామ సభలో పెట్టి అర్హులను ఎన్నుకున్నారా**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య**

**అశ్వాపురం జనవరి 24 సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో విలేకరుల



సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఓరుగంటి భిక్షమయ్య మాట్లాడుతూ గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. అనంతరం పినపాక నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మీ టిఆర్ఎస్ ప్రభుత్వం లో యాదవ సోదరులకు, ముస్లిం మైనార్టీ సోదరులకు, దళిత సోదరులకు మీరు ఏ పద్ధతిలో కమిషన్లు తీసుకొని లోన్లు ఇచ్చారు అందరికి తెలుసు అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన రూపంలో అర్హులైన నిరుపేదలను గుర్తించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఇస్తూ ఉంటే మీ ప్రభుత్వం వార్వ లేక నిందలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ బాబు, ఎక్కటి సత్యనారాయణరెడ్డి, తెల్లం వీరభద్రం, బట్ట సత్యనారాయణ, భద్ర రెడ్డి, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల లో టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్

# హామీలు అమలు చేయాలి

**వైయస్సార్సిపి స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు రాజశేఖర్**

**తుగ్గలి జనవరి 24సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని వైఎస్ఆర్సిపి స్టూడెంట్ ఫెడరేషన్



తాలూకా అధ్యక్షుడు కడమ కుంట్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో విద్యాభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను అస్తవ్యస్తంగా తయారు చేసింద న్నారు. గతంలో అమ్మఒడి కింద విద్యార్థి తల్లిదండ్రులకు రూ 15 వేలు నగదు జమ అయ్యేద్దన్నారు. అయితే ఎన్నికల సమయంలో అమ్మఒడి కింద ఇంట్లో ఎంతమంది బడికి వెళ్తూ ఉన్న అంతమందికి రూ 15 వేలు ఒక్కొక్కరికి ఇస్తామని చెప్పడం జరిగింది. టిడిపి పార్టీ నేడు వాటిని అమలు చేయడం లేదన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. అందువల్ల విద్యాభివృద్ధి కోసం త్వరలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు .

# ఆడపిల్లను బ్రతకనిద్దాం...

**యస్సీ,యస్టీ,బిసి, మైనార్టీ మహిళ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి**

**కర్నూలు జనవరి 24సూర్య న్యూస్** ఆడపిల్లను బ్రతకనిద్దాం అని యస్సీ,యస్టీ,బిసి, మైనార్టీ మహిళ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. జాతీయ




బాలిక దినోత్సవం సందర్భంగా ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి గర్భంలోనే ఆడ శిశువు అని తెలిస్తే గర్భాన్ని తొలగిస్తున్నటువంటి ఈ పురుషాధిక్య సమాజంలో ఆడపిల్లను పుట్టనిద్దామని లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపైచర్యలు చేపట్టి సమాజంలో ఆడపిల్లను స్వేచ్ఛగా బ్రతకనిద్దామని ఆమె అన్నారు. అంతేగాక ఆడపిల్లలకు ఉచిత విద్యను, ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం అందించి ఆడపిల్లల ఎదుగుదలకు కృషిచేయాలని ఆమె కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఆడ - మగ సమానము అనే జండర్ క్లాసులను నిర్వహించి ఇద్దరూ సమానం అన్న సందేశాన్ని చిన్నప్పటినుంచే పిల్లల్లో కలిగించాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా మరియు గుత్తి మండలం అధ్యక్షురాలు తాటికొండ సుంకమ్మ పాల్గొన్నారు.

### జనసేన పార్టీకి గాజు గాజు గుర్తును ప్రకటించడంపై

# హర్ష వ్యక్తం చేసిన నిమ్మకాయల రాము

**హిందూపురం జనవరి 24 సూర్య న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గుర్తింపునిస్తూ గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా కేటాయించడం హర్షించదగ్గ




విషయమని జనసేన నాయకులు నిమ్మకాయల రాము హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా పవన్ కళ్యాణ్ పడ్డ శ్రమ వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు రాజకీయ పార్టీలను అణచివేత ధోరణితో వ్యవహరించిన తీరు పట్ల ఆయన విరుచుకుపడ్డ విధానం, అదేవిధంగా ప్రజా సమస్యల మీద ఆయన అనునిత్యం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద తనదైన శైలిలో వ్యవహరించిన తీరు దాని ఫలితంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకి 21ఎమ్మెల్యే స్థానాలకు 21 , రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తే రెండు ఎంపీ స్థానాలు ప్రజలు జనసేన పార్టీకి బహుమతిగా ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే డిప్యూటీ సీఎం హోదాలో అలాగే ఆయన తీసుకున్నటువంటి శాఖల పైన చిత్తశుద్ధితో అనునిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ ను దేశంలోనే రెండో స్థానంలో నిలబెట్టడం జరిగిందన్నారు. ఇది జనసేన పార్టీకి జనసేన నాయకుడిగా మాకు చాలా గర్వకారణం ఇలాంటి సందర్భంలో జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును శాశ్వతంగా కేటాయించడం శుభ పరిణామం ఇకముందు కూడా జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు మరింత ఉత్తేజంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

### ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో....

# చిరుధాన్యాల అవగాహన ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన

**పులివెందుల జనవరి 24 సూర్య న్యూస్:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,తిరుపతి వారు అఖిల భారత జొన్న మరియు చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక 2024-25 భాగంగా "చిరుధాన్యాలపై అవగాహన మరియు ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన" అనే అంశం మీద ఎస్సి కులానికి చెందిన 30 మందికి శిక్షణా కార్యక్రమం శుక్రవారం అనగా జనవరి 24వ తేదిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కలీముల్లా చిరుధాన్యాల ఉపయోగాలు, ఆవశ్యకత, పోషకాలు, యంత్రాలు పై సంపూరణ అవగాహన కలిగించేలా కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. డాక్టర్. ఎస్. కలీముల్లా మాట్లాడుతూ ఆహార సంక్షోభంతో ఉన్న కుటుంబాలు పోషకార ఒత్తిడితో బాధపడుతున్నారని, చిరుధాన్యాలు తీసుకోవటం వలన పోషకాలు పుష్కలంగా మన శరీరానికి అందుతాయని చెప్పారు. అనంతరం అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి చిరుధాన్యాల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద ప్రసంగించారు.




అనంతరం అధ్యాపకుడు డాక్టర్. సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న ఎల్.బి.ఐ సెంటర్ లో చిరుధాన్యాల యంత్రాల పనితీరును, వివరాలను వివరించి మరియు స్వయంగా కొర్రలను శుద్ధి చేయటం, పొట్టు తీయటం, రవ్వ చేయటం ప్రదర్శన చేసి కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. అధ్యాపకుడు డాక్టర్. జాకిర్ బాషా కళాశాలలో చిరుధాన్యాలతో కుకీస్, కేక్ తయారు చేయు విధానం ప్రదర్శన చేసి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమం కిట్, సర్టిఫికెట్లతో పాటు కొర్ర రవ్వ, రాగి మాల్ట్, మరియు జొన్న, రాగి, సజ్జలతో తయారు చేసిన లడ్డులు, చిరుధాన్యాలు సావరీస్ ఉచితంగా పంపిణి చేసారు. కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులు శిక్షణా కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకున్నామని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎల్.బి.ఐ అధికారి ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల పీ.డి రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు కు గణ స్వాగతం

# పలికిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం జనవరి 24 సూర్య న్యూస్** నాలుగు రోజులు దావోస్ టూర్ తరువాత. సీఎం చంద్రబాబు నాయుడు ఒకరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో పలువురు



కేంద్ర మంత్రులను కలిశారు. ఆ తర్వాత ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు నాయుడు కి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు. పలువురు మంత్రులు అధికారులు స్వాగతం పలికారు అనంతరం హెలికాప్టర్లో ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

### జొన్నవాడ దేవస్థానం...

# పెన్నా నది పక్కన మృతదేహం



**బుచ్చిరెడ్డిపాలెం జనవరి 24 సూర్య న్యూస్** మండలం లో జొన్నవాడ గ్రామంలో దేవస్థానం పక్కన ఉన్న పెన్నా నది వద్ద మృతదేహం లభ్యం. వివరాలలోకి వెళితే చనిపోయిన వ్యక్తి అల్లూరు మండలం ఆర్తమల్లూరు గ్రామానికి చెందిన గుంజి మురళిగా తెలుస్తుంది. ఇతను కోట మండలంలోని ఫైర్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నట్టు జనవరి 9న సస్పెండ్ అయినట్లు బుచ్చి పోలీసులు వివరించారు. అయితే రాత్రి మద్యం తాగిన మత్తులో గోడ పైనుంచి పెన్నా నదిలో పడ్డట్లు అర్థమవుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బోగాల కట్ట లో ఉచిత కంటి పరీక్షలు

**యాడికి జనవరి 24 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బోగాలకట్ట గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ



కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో మొత్తం 45 మంది హాజరయ్యారు. వీరిలో నలుగురు కంటి ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగింది. కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి,, ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా. అప్పయ్య, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఏ ఎన్ యం రమా దేవి ,యం యల్ హెచ్ పి జ్యోతి,ఆశాకార్య కర్త వసంత మరియు 104 అనిల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

# బాలికలతోనే..భవిష్యత్తు..!

**విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలంటూ హితువు**

**ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుహాసిని**

**చిన్నగొట్టిగల్లు జనవరి 24 సూర్య న్యూస్:** బాలికలే సమాజ మనుగడలకు భవిష్యత్ అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని అన్నారు. శుక్రవారం సూపర్వైజర్ సుహాసిని ఆధ్వర్యంలో రంగన్న గారి గడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ ఆడపిల్లలు సృష్టికి మూలాలని, ఆడపిల్లలు లేకుంటే సమాజమే అంధకార మయమన్నారు. ఆడపిల్లలనే లింగ




వివక్షతతో బృణ హత్యలను మానుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. పౌష్టికహారాన్ని అందించి ఆడపిల్లలను సంరక్షించాలన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను నిర్మూలించాలని కోరారు . బాల్యవివాహాల వల్ల జరిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. బాలికల సంరక్షణ మన అందరి బాధ్యత అంటూ బాలికల అక్రమ రవాణా,లైంగిక దోపిడీల వంటి అత్యాచారాలు,హత్యలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సమాజంలో పూర్తి స్థాయిలో అరికట్టాలని కోరారు. బాలికలకు ఉన్న అడ్డంకులు తొలగాలంటే విద్య ఒక్కటే ఆయుధమన్నారు. ఆడపిల్లలను విద్యావంతులను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో బాలికలకు సమాన విద్యను అందించి ప్రోత్సహిస్తున్నదని అన్నారు. చదువుకున్న ఆడపిల్ల ఆ ఇంటికి వెలుగునిచ్చే మణిదీమని అన్నారు. విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని ఆమె బాలికలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోహెచ్ యం భాను ప్రకాష్ ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

### పంచముఖి ఆంజనేయస్వామి గుడిలో

# మండల పూజ కార్యక్రమం

**యాడికి జనవరి 24 సూర్య న్యూస్ :** మండలంలోని వెంగమనాయుడు కాలని యందు వెలసిన శ్రీ పంచా ముఖ ఆంజనేయ స్వామి 41 వ రోజు మండలపూజ కార్యక్రమం ఘనంగ నిర్వహించడం జరిగింది. పూజ కార్యక్రమంలో బాగంగా స్వామి వారిని వివిధ రకాల పూలతో ఆలంకరించడం జరిగింది. స్వామి వారి ముందు హెూమం ఏర్పాటు చేసి వేదమంత్రలతో స్వామి వారికి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం



వచ్చిన వందలాదిమంది భక్తులకు అన్న దానం నిర్వహించడం జరిగింది. ఈ 41 రోజులు క్రమం తప్పకుండ ప్రతి రోజు భజన కార్యక్రమం నిర్వహించిన భజన గురువులు నాగలింగేశ్వర ఆచారి, జయసింహ, శ్రీనివాసులురెడ్డి,రామంజీ. బాస్కర్ రెడ్డి లకు ఆలయ కమిటి వారు శాలువలతో పూలదండలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింత గంగారాజు ఉపాదక్షులు,పురుషోత్తం ఆచారి, ప్రధానకార్యదర్శి, కంబగిరి, కమిటి సభ్యులు మార్ల రాము,రామంజుల రెడ్డి రామయ్య ఆచారి దాసరి నరేంద్ర, ఉక్కి సుల, లక్ష్మి నారయణ, చైతన్య క్రిష్ణ. సి. శివక్రిష్ణ,బోయ రమణ,శిరివెల్ల యగంటి,ఓబులేసు,వేణు మాధవ, దాసరి క్రిష్ణ,వెల్పుల మల్లికార్జున యల్లపు రామకృష్ణ,శంకర నిరంజన్,మధు ఆచారి, పెనుకొండ నాగభూషణం భక్తులు తదితరులు పాల్గొన్నరు.

# వైసీపీ చేసిన ధర్నాకు టిడిపి నాయకులు నిరసన

**కొడవలూరు జనవరి 24 సూర్య న్యూస్ :** కొడవలూరు మండలం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూగోవర్ధన్ రెడ్డి మాట్లాడిన భాష చూస్తుంటే ప్రసన్నకుమార్ రెడ్డి కళ్ళల్లో ఆనందం చూసేందుకు మాట్లాడినట్టుగా ఉంది. ఇంకొక విధంగా ఆలోచిస్తే మీరు మంత్రిగా ఉన్నప్పుడు కోవూరు నియోజక వర్గంలో మిమ్మల్ని అడుగుపెట్టనివ్వలేదు అందుకని వ్యంగ్యం గా పొగిడినట్టుగా ఉంది. కోవూరు నియోజకవర్గం అవినీతిలో నెంబర్ వన్ అని మాట్లాడారు. వ్యంగ్యంగా మాట్లాడారా కన్ఫ్యూజ్ అయి మాట్లాడారా అర్థం కావట్లేదుఅవినీతి రహిత అనబోయి అవినీతిలో నెంబర్ వన్ అని అన్నట్టుగా నాకు అనిపిస్తుంది. కోవూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా వందల ఎకరాల గ్రావెల్ గుట్టలు కనిపిస్తుంది ఎక్కడికి పోయినా అక్రమ లేఅవుట్లు అవినీత పాలనలు నెంబర్ వన్ స్థాయి ఎవరి పాలలో జరిగిందో అర్థం అవుతుందికనిగిరి



రిజర్వాయర్ ఒకసారి చూడండి కేజిఎఫ్ స్థాయిలో దాన్ని నాశనం చేసిన చరిత్ర మీరు మర్చిపోయారా మీ మాజీ శాసనసభ్యుడు అంతటితో సరిపెట్టుకోకుండా కోట్ల వ్యర్థాలు ఇతర రాష్ట్రం నుండి కమిషన్ తీసుకొని కోవూరు నియోజకవర్గానికి తీసుకువచ్చిన ఘనత మీ మాజీ శాసనసభ్యులు కాదా కోవూరు నియోజకవర్గంలో వికలాంగులకు ట్రై సైకిల్, నిరుద్యోగులకు జాబ్ మేళా, ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించిన ఘనత కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికోవూరు నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు నిరంతరం ఆమె కృషి చేస్తున్నారు టిడిపి నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కోడూరుక మలాకర్రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మండి పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



### విశ్వవిఖ్యాత నాటసార్వభౌమ నందమూరి తారక రామారావు

# భారతరత్న అవార్డు ఇవ్వాలి

**ధర్మవరం జనవరి 24 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని



కోరుతూ సంకల్ప మండల దీక్ష చేపట్టిన పట్టు చీరల పాలిష్ కార్మికుడు బి ఎల్ నరసింహులు సంకల్ప.మండల దీక్ష చేపట్టి 35 రోజులు సందర్భంగా ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ అధినేత అనంతపురం జగన్ బాలకృష్ణ అభిమానులతో కలసి దీక్ష చేపట్టిన నరసింహులుకు సంఘీభావం తెలిపారు అనంతరం ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ అధినేత జగన్ మీడియాతో మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నాటసార్వభౌమ నందమూరి తారక రామారావు గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము ప్రతిరోజు ధర్మవరం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బి ఎల్ నరసింహులు సంకల్ప మండల దీక్ష లాగా చేస్తున్నట్టు మాకు సమాచారం అందిన వెంటనే ఆయనకు మద్దతుగా తెలపడం కోసం ఇవాళ నందమూరి బాలకృష్ణ అభిమానులు సంఘం నాయకులు అందరం తరలివచ్చాము అభిమాని కమలాకర్ ఆహ్వానం మేరకు మేము ధర్మవరం వచ్చి నరసింహులుకు మద్దతు తెలపడం జరిగింది నరసింహులు ఈ ఉద్యమాన్ని మొదలుపెట్టినది ఒక విత్తనం లాగా నేను భావిస్తున్నాను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఈ నిర్ణయాన్ని తీసుకుంటే బాగుంటుంది తెలుగు ప్రజలందరూ ప్రపంచవ్యాప్తంగా సంతోషిస్తారు లేకపోతే భవిష్యత్తులో దీనిని స్ఫూర్తి తీసుకొని నందమూరి బాలకృష్ణ అభిమానులం అందరం అన్ని ప్రాంతాలలో ఉద్యమలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మవరం బాలకృష్ణ అభిమానులు ఎన్.బి.కె కమలాకర్.నవీన్.రాము. శివానంద.తలారి బాబు.విశ్వనాథ్.చంద్రశేఖర్.ఆజాద్.వేటూరి లింగమయ్య.రాము.నాయుడు.గోల సుధీర్ నాయుడు.శరత్, రాయపాటి శివ, మనోహర్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

### బాలికలకు బంగారు

# భవిష్యత్తు అందిద్దాం..

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత వెల్లడి**

**నెల్లూరు జనవరి 24 సూర్య న్యూస్** బాలికలకు బంగారు భవిష్యత్ అందించడం సమాజంలో ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సుజాత అన్నారు.







శుక్రవారం ఉదయం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నగరంలోని కస్తూరిదేవి హైస్కూల్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొన్న విద్యార్థినులు బాలికా విద్య ఆవశ్యకత, బాల్యవివాహాల నిర్మూలన, సృష్టికి ఆధారం బాలికలు, ఆడపిల్ల ఇంటికి భారం కాదు ఇంటికి వెలుగు, బాలికా విద్య దేశాభివృద్ధికి మూలం వంటి నినాదాలతో బాలికల గొప్పదనాన్ని అందరికీ తెలిసేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాల్లో ఉన్నతంగా రాణించేందుకు లింగవివక్ష లేకుండా అన్ని అవకాశాలను సమానంగా కల్పించాలన్నారు. స్త్రీలను గౌరవించడం ఒక డిమాండ్ కాదని, వారి ప్రేమ, ప్రేరణ, పాలన, లాలన మన మేథో, నైతికశక్తుల రెట్టింపు కోసమే అవసరమనే విషయాన్ని లోతుగా ఆలోచన చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం ఆధిక్యత అనే ఆలోచనను దరికి రానీయకూడదన్నారు. అప్పుడు అద్భుతమైన నవ సమాజానికి నాంది పలకవచ్చన్నారు. మహిళా పోలీసుస్టేషన్ డిఎస్‌పి రామారావు మాట్లాడుతూ బాలికలకు మనం ఇచ్చే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలే వారికిచ్చే నిజమైన గౌరవాలుగా చెప్పారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన పెంచడమే జాతీయ బాలికా దినోత్సం ప్రధాన లక్ష్యంగా చెప్పారు. బాలికలకు రక్షణకు ఉన్న చట్టాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జువైనల్ యాక్టు, బాల్యవివాహాల నిషేధ చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, బాలకార్మిక నిషేధ చట్టం వంటి అనేక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని, వీటి అమలుకు అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. ఎన్ని చట్టాలున్నా బాలిక రక్షణ, హక్కులు, ఆర్థిక పరిపుష్టికి సమాజమే ప్రధాన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. బాలికలను అందరూ గౌరవించి వారి అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. తొలుత అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌చార్జి పిడి అనూరాధ, జిల్లా కార్మికశాఖ అధికారి వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటసుబ్బయ్య, ఎంఇవో జానకిరాం, బాలల సంరక్షణ అధికారి సురేష్, సమత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు తరుతరులు పాల్గొన్నారు.

### ఐదేళ్ల విధ్వంస పాలన తర్వాత

# ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం

**అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుంది**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ల దావోస్ పర్యటన విజయవంతం : మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**




**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 24సూర్య న్యూస్:** ఐదేళ్ల విధ్వంస పాలన తర్వాత ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ఏడు నెలల క్రితమే మొదలైందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ల దావోస్ పర్యటన విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల ఏలుబడిలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పుడా పరిస్థితులు లేవని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆహ్వానించేందుకే వారు దావోస్ వెళ్లారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టం భర్తీ కానుందన్నారు. జగన్ పాలనలోని సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడంలో తమ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి అనుభవం ఉందని, ఆ దిశగా ఇప్పటికే ఆయన ప్రయత్నాలు ప్రారంభించారని తెలిపారు. ప్రతికూలతలన్నీ అధిగమించి రాబోయే పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునివ్వడంలో రాష్ట్రం ముందుంటుందనడంలో అనుమానం లేదన్నారు. రాజధాని అమరావతి పనులు కూడా ఊపందుకుంటున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో చంద్రబాబు పాలనలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. గత ఐదేళ్ల చీకటి పాలన నుంచి చంద్రబాబు నాయుడి స్వచ్ఛమైన పాలన రాష్ట్రానికి కొత్త వెలుగులు వస్తున్నాయని ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు.

# హాస్పిటల్ లో ప్రైవేటు అంబులెన్స్ వారి ఆగడాలను అరికట్టండి

**- సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 24 సూర్య న్యూస్** పట్టణంలో గల ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం(సిహెచ్.సి) పట్టణ ప్రజలకే కాదు,చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తుంది. యాక్సిడెంట్స్ మరియు ఎమర్జెన్సీ కేసులను మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా కేంద్రమైన విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తరలించాల్సి ఉందని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు.కాని జగ్గయ్యపేట సి.హెచ్.సి ప్రభుత్వ వైద్యశాల నుండి 108 అంబులెన్స్ ద్వారా ఎక్కువ కేసులను విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ కితీసుకెళ్ళుతున్నాయన్నారు.కోహెన్స్ కంపెనీ వారు అందించిన అంబులెన్స్ అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు.కాని ప్రభుత్వ హాస్పిటల్ నుండి కొందరు సిబ్బంది ప్రైవేటు అంబులెన్స్ లను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలియజేసారు.ప్రైవేటు అంబులెన్స్ వారికి విజయవాడ,ఖమ్మం ప్రాంతంలో గల ప్రైవేటు హాస్పిటల్స్ వారు వారికి పారితోషికాన్ని ఇస్తున్నట్లు సమాచారం తెలుస్తుందని ఆయన అన్నారు.దీనితో ప్రైవేటు




అంబులెన్స్ వారు ప్రభుత్వ వైద్యశాలకు పేషెంట్లను తీసుకెళ్ళాల్సి ఉందని ఆయన అన్నారు.కాని డాక్టర్స్ సిఫార్సు లను పక్కన బెట్టి అంబులెన్స్ లో ఎక్కిన వారిని ప్రభావితం చేసి వారిని ప్రైవేటు హాస్పిటల్స్ కి తరలిస్తున్నారని ఆయన తెలియజేశారు.దీని వల్ల ప్రభుత్వ వైద్యశాల నుండి పేదలకు ఉచితంగా వైద్యం అందక పోవడమే కాకుండా,పేదలకు వైద్యం కోసం నగదును ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు గురి అవుతూ అప్పుల పాలౌతూ,కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు.ఈ విషయాన్ని జగ్గయ్యపేట పట్టణ సి.హెచ్.సి సూపర్నెంట్ ఆళ్ళ హరీష్‌కి సిపిఐ పట్టణ సమితి వినతిని సమర్పించింది.ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి విజయవాడ కి మెరుగైన వైద్యం కోసం రోగులను ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించే విషయంలో విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ లో దించిన అంబులెన్స్,ప్రభుత్వ హాస్పిటల్ వారి వద్ద నుండి అక్నాలెజ్మెంట్ ని ఇక్కడ ప్రభుత్వ హాస్పిటల్ వారు సేకరించాలని ఆయన అన్నారు.పేద ప్రజల కోసం ప్రభుత్వ హాస్పిటల్ నుండి అందిస్తున్న ఉచిత వైద్యం ద్వారా పేదలు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు మెటికల శ్రీనివాసరావు,వై భాను తదితరులు పాల్గొన్నారు.

### స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో...

# బేటీ బచావో-బేటీ పడావో పై అవగాహన

**బాలిక విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం**

**యాడికి జనవరి 24 సూర్య న్యూస్** మండలంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో శుక్రవారం బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.బాలికా విద్యతోనే



సమాజంలో మార్పు సాధ్యమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయకుమారి తెలిపారు.శుక్రవారం యాడికిలో -స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో -బేటీ పడావో పై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలిక తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని తెలిపారు. బాలిక విద్యతోనే సమాజంలో మార్పు తీసుకురావడం సాధ్యమని తెలిపారు.బాలిక విద్య ను పెంపోందిం చడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు.బాల్య వివాహల వలన కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహాలక్ష్మి, గీత, కుమారి, విజయ లక్ష్మి, పార్వతి,స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ ఉపాధ్యాయులు తహరున్, జ్ఞానేశ్వరీ, కుమారి,కృష్ణవేణి, సుమాంజలి,అమరావతి,తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి స్వీకారం చుట్టిన

# చింతల సీతారామయ్య

**పెనుగంచిప్రోలు కాజ్ వే పై లైటింగ్ పనులను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు చింతల**

**గత ప్రభుత్వం కాజ్ వే పై లైటింగ్ పట్టించుకోకపోవడంతో శిథిలా వ్యవస్థకు చేరి చేరింది**




**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 24సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మున్నేరు కాజవే పై లైటింగ్ లేక ప్రజలు రాత్రి సమయంలో చాలా ఇబ్బంది గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ లైటింగ్ పనులు వచ్చే సంవత్సరం (2026) మార్చి ఏప్రిల్ నెలలలో బాగు చేస్తారేమో అని గ్రామ ప్రజలు భావించినారు. కానీ ఒక సంవత్సరం ముందుగానే కాజ్ వె పై లైటింగ్ పనులు ప్రారంభించినారు. శుక్రవారం నుండి పాడైన పోల్స్ ను తీసివేసి వాటి స్థానంలో వాటి స్థానంలో కొత్త ఫోల్స్ ను ఏర్పాటు చేసి లైటింగ్ మొత్తం పూర్తి కాగానే జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పునఃప్రారంభించబడును. అని పెనుగంచిప్రోలు తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయం నుంచి తెలిపారు.

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్

# జయంతి వేడుకలు



**ధర్మవరం జనవరి 24 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని స్థానిక బి. సి హాస్టల్ నందు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్.జయంతి సందర్భంగా విద్యార్థు లతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకుడు సాకే, పోతులయ్య పార్టీ నాయకులు మామిళ్లపల్లి వేమరాజు, షైక్.సర్ఫుద్దీన్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభ నిర్వహణ కార్యక్రమం

**ఈ నాలుగు పథకాలు నిరంతర ప్రక్రియ...సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ టౌన్ జనవరి 24 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గ శ్రీనివాస్ నగర్ గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు






గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నారాయణ్ అమిత్ సబ్ కలెక్టర్,ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి,ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా ప్రజా పరిషత్తు నల్గొండ,దేవ్ సింగ్ మండల ప్రత్యేక అధికారి,శేషగిరి శర్మ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వెంకటరమణ డీ ఈ ఈ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,రాఘవరావు డివిజనల్ పంచాయతీ అధికారి,భద్రయ్య పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పై నాలుగు పథకములలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు నోటీసు బోర్డుపై ప్రదర్శించినారు.దరఖాస్తు చేసుకున్న పేర్లు సంబంధిత అధికారులు చదివి ప్రజలకు వినిపించినారు అన్నారు.ఆ దరఖాస్తులలో అర్హులు, అనర్హులు గుర్తించమని తెలిపినారు. ఇది మంజూరి జాబితా కాదని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయదలచుకున్నచో దరఖాస్తులు ఈగ్రామ సభయందు ఇవ్వమని తెలిపా రు. గ్రామసభకు రానివారు గ్రామపంచాయతీ కార్యదర్శికి గాని తదుపరి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో సమర్పించవలెనని తెలియజేసారు.ఈ నాలుగు పథకములు అర్హులైన వారికి అందజేస్తామన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని అర్హులందరూ పూర్తి అయినంత వరకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపినారు. శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీ జిల్లా రాష్ట్ర స్థాయి పంచాయతీ అవార్డులు దక్కించుకున్నందుకు సబ్ కలెక్టర్, జిల్లా పరిషత్తు సీఈఓ గ్రామ ప్రజలను పూర్వపు పాలకవర్గం సభ్యులను అందరికీ అభినందనలు తెలియజేసినారు.

# గంజాయిపై గట్టి నిఘా: ఏసీపి తిలక్

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి24 సూర్యన్యూస్** గంజాయి తరలించే ముఠాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లుగా నందిగామ ఏసీపి ఏబీజీ తిలక్ అన్నారు.కంచికచర్ల పోలీసు స్టేషన్ పరిధిలో గురు, శుక్రవారాలలో పోలీసులు వహనాల తనిఖీలలో రెండు వేర్వేరు చోట్ల 10 కేజీల గంజాయిని, ఒక కారు, రెండు బైక్ లను, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్ తెలిపారు. శుక్రవారం కంచికచర్ల పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయి,వాహనాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముఠాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో గంజాయి రవాణా కేసులలో ఉన్నవారిపై ఖచ్చితంగా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంచికచర్ల మండలంలో ఎక్కువగా ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులకు గంజాయి మూలాల లేకుండా చేస్తామని తెలిపారు. అదే సమయంలో గత వారం పదిరోజులు నందిగామ, చిల్లకల్లు పోలీసు స్టేషన్ లో పరిధిలో దాదాపు ఐదు వందల కేజీల గంజాయిని, పలు వాహనాలను



స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కంచికచర్ల కు సంబంధించిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం పరిటాల శివారు ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ లో ఒక కారును ఆపి అనుమానాస్పదంగా ఉన్న ఏడుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఈ గంజాయిని వారు చిన్న చిన్న పొట్లాలుగా కడుతున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆరు కేజీల గంజాయి, ఒక కారు ఏడుగురు వ్యక్తులను ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే శుక్రవారం ఉదయం జుజ్జూరు రోడ్డులో వాహనాలను తనిఖీ చేపట్టగా రెండు బైక్ లపై ఆరుగురు వ్యక్తులు పోలీసులను చూసి పరారీ అయ్యేందుకు ప్రయత్నించారని, వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ రెండు కేసులు పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ 2.5 లక్షలు అని తెలిపారు. రెండు సంఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్ తో పాటు నందిగామ రూరల్ ఇన్చార్జి సిఐ మరియు నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు, కంచికచర్ల, వీరులు పాడు ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కోరుకొండ లక్ష్మి నరసింహస్వామి
# ఆలయ అభివృద్ధిపై చర్యలు..!

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తో భేటీ అయిన**
**అన్నవరం దేవస్థానం ఈఈ, డీఈఈ**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 24 సూర్య న్యూస్:** ప్రసిద్ధి గాంచిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం అభివృద్ధికి డిపిఆర్ లు తయారుచేయాలని






అన్నవరం దేవాలయం ఈఈ మరియు డిఇఇ లను కోరగా నేడు ఎమ్మెల్యే ఆదేశానుసారం తయారుచేసిన డిపిఆర్ లను అన్నవరం దేవాలయం ఈఈ రామకృష్ణ మరియు డిఈఈ ఉదయ్ కుమార్ ఎమ్మెల్యే కి అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల ఆలయ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. ఈ DPR డిపిఆర్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన నిధులు మంజూరు చేసేలా చూస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. అలాగే టెంపుల్ టూరిజం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కి, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేసారు. అదేవిధంగా కోరుకొండ మండలం కణుపూరు దేవాలయం అభివృద్ధికి డిపిఆర్ తయారుచేయాలని ఈ ఆలయానికి ముఖ్యంగా కొండకు రోడ్ మార్గం ఏర్పాటు చేయాలనీ, అలాగే కొండ దిగువన అర్ధనారీశ్వరుల విగ్రహం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడానికి డిపిఆర్ తయారుచేయాలని అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను కోరడమైనది.

# తల్లిదండ్రులకు 'సమస్కృతి'కి ఆహ్వానం

**ప్రతి ఏటా కొత్త కాన్సెప్ట్ తో "గురుదేవ్"**

**చర్ల జనవరి 24 సూర్య న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీలోని మారుమూల మండలమైన చర్లలో స్థాపించబడిన "గురుదేవ్" విద్యాలయం క్రియేటివిటీ రోజురోజుకు




కొత్త హంగులతో రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ కొత్త దిశా నిర్దేశం ఇస్తుందని చెప్పక తప్పదు. ఈ స్కూల్లో ఏదో ఒక నూతన కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా రూపొందించి దాన్ని విజయవంతం చేసేంత వరకు నిద్రపోరు ఈ విద్యాలయం వ్యవస్థాపకులు, స్టాఫ్. అందులో భాగంగానే ఈ సారి కూడా ప్రతి ఏటా జరిగే స్వయంగా విద్యార్థులచే తమ తమ తల్లిదండ్రులను తమ స్కూల్ కు రప్పించి వారిని తమ కళా నైపుణ్యతను ప్రదర్శించి వారిచే ఔరా అనిపించుకోవడం వీరికి షరా మామూలుగా మారిందనడంలో అతిశయోక్తి కాదేమో. అందుకే ఈసారి కూడా 'నమస్కృతి' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 25 (శనివారం) తేదీ నాడు ఉదయం 9.30గంటలకు ప్రారంభమై మూడు రోజులపాటు అనగా 27వ తేదీ వరకు స్కూల్ వార్షికోత్సవాన్ని కూడా జోడించి అందరినీ అలరింపజేసి వారిచే చప్పట్లు కొట్టించుకునే కార్యక్రమమే ఈ "నమస్కృతి" అని చెప్పవచ్చు. ఈ ప్రోగ్రాంలో నర్సరీ నుంచి టెన్త్ వరకు విద్యార్థినీ, విద్యార్థులు రకరకాల వేషధారణలు ధరించి, ఆట, పాటలు, డ్యాన్సతో అందరినీ మైమరిపించేందుకు వారిని స్టేజీ ఎలాంటి వణుకు, బెరకు లేకుండా నిర్భయంగా తమ ప్రదర్శనలు ఇచ్చేలా వారిని తయారు చేసేందుకు ఆ విద్యాలయ స్టాఫ్, హెచ్ఎం హెచ్ జీకే గిరీ ప్రోత్సాహం, అకుంఠిత దీక్ష దాగుంది. దీంతో ఈ విద్యాలయంలో చదివే పిల్లలు ఎక్కడికెళ్లినా వారు విజయం సాధిస్తారనే నమ్మకం. ధైర్యం తల్లిదండ్రుల్లో దృఢంగా నాటుకుందంటే అతిశయోక్తి కాదేమో మరీ. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను చూసేందుకు పిల్లల తల్లిదండ్రులు తమ తమ బంధుమిత్రులను సైతం ఆహ్వానిస్తున్నారని తెలుస్తోంది. దీన్ని తిలకించేందుకు ఆ మండల ప్రముఖులు, ఇతర పాఠశాల పిల్లలు సైతం ఉత్సుకతతో ఉన్నారని అర్థమవుతోంది. ఏది ఏమైనా గురుదేవ్ పిల్లలా.... మజాకా అనే రీతిలో సాగే "నమస్కృతి" నూటికీ నూరు శాతం సక్సెస్ కావాలని ఆ విద్యాలయ హెచ్ఎం గిరి ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్స్ మల్లాది సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ గార్లు మనసారా కోరుకుంటూ అందరినీ ఆహ్వానిస్తున్నారు.

## మాదిగల అభివృద్ధికి...
# కృషి చేయండి

**ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం**

**డొక్కా మాణిక్య వరప్రసాద్ రావును కలిసిన టిఎం రమేష్**

**చిప్పగిరి జనవరి 24 సూర్య న్యూస్** మాదిగల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయండి అని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ను ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ కోరారు. శుక్రవారం గుంటూరు పట్టణం నందు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు టీం రమేష్ మాదిగ ప్రభాత వార్తకు ఫోన్ ద్వారా తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థించి తీర్పు నివ్వడంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు జరిపి మాదిగ మాదిగ ఉప కులాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు సహకారం అందించాలని విషయంపై మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద రావు గారితో చర్చించినట్లు తెలిపారు. అనంతరం డొక్కాను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ. ఎమ్మార్పీఎస్ఎస్ తుగ్గలి మండలం కన్వీనర్ ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో...
# ముగిసిన రోడ్డు భద్రత వారోత్సవాలు

**నెల్లూరు జనవరి 24 సూర్య న్యూస్** నెల్లూరు నగరంలో 17వ తేదీ నుంచి 23 వరకు వివిధ కూడలిలో ఎన్ ఏస్ ఏస్ సిబ్బంది ద్వారా రోడ్డు భద్రతా వారోత్సవాలను నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు సౌత్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, నార్త్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి సర్టిఫికెట్లు, మొమెంట్స్ అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందితో కలిసి వాలంటీరింగ్ సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు , ప్రజలకు ట్రాఫిక్ నియమలపై అవగాహన కల్పించినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.. విద్యార్థులు అందరూ హెల్మెట్ ధరించాలని , అతివేగం ప్రమాదకరం అని తెలిపారు.. అనంతరం సౌత్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ నేటి యువతకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన చాలా అవసరం ఉంది అని, భారతదేశంలో యువత ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలకు గురవుతున్నారు అని వాటిని అధిగమించాలని తెలిపారు.. మొబైల్ ఫోన్



డ్రైవింగ్ అనేది చాలా ప్రమాదకరం అని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించటం చాలా ముఖ్యం అని అన్నారు.. అనంతరం నార్త్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ మాట్లాడుతూ యువత అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మన కుటుంబం కోసం మనం ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అలానే ఆహార నియమాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## జిల్లాలో కల్లుగీత కులాలకు
# 11 మద్యం షాపులు

**లాటరీ పద్ధతిలో పారదర్శకంగా షాపుల కేటాయింపు ప్రక్రియను**
**నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య జనవరి 24 సూర్య న్యూస్ :** జిల్లాలో కల్లుగీత కులాలకు 11 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.



శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 11 మద్యం షాపులను కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో కల్లుగీత వారికి సంబంధించి కేటాయించిన 11 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గంలో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ్, గౌండ్ల నాలుగు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించడం జరిగింది. రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలిటీలు, అలాగే మండలాలకు ఈ 11 షాపులు కేటాయించబడ్డాయి. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబంధించిన పెద్దలు మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వీడియోగ్రఫీ చేస్తూ నిర్వహించాం. షాపుల కేటాయింపుపై ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుందని, ప్రభుత్వ మార్గదర్శక రమేరకు తదుపరిచారులు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, కల్లుగీత కులాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై...
# విద్యార్థులకు అవగాహన సదస్సు

**మహానంది జనవరి 24 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా



ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ...బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల, అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపారు. విద్యార్థులు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ, చదువు మీద దృష్టి పెట్టి, బాగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనారాయణమ్మ, మహిళా పోలీస్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ భరోసా జాబితాలో అనర్హులు

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్**

**మహబూబాబాద్ జనవరి 24 సూర్య న్యూస్ :** బయ్యారం మండలంలో గ్రామ పంచాయతీలలో గ్రామసభలంటూ జనాలకు ఊదరగొడుతూ,సంక్షేమ పథకాల వస్తాయంటూ అనర్హులను ఎంపిక చేస్తూ అధికారి పార్టీ కనుసన్నలలో లిస్టు తయారు చేశారని,అర్హులకు మొండి చేయి చూపుతు న్నారని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శుక్రవారం ఆరోపించారు. ఈనెల 21వ తారీకు నుండి 24వ తారీఖు వరకు గ్రామ సభలో, అధికార పార్టీ నాయకులు,అధికారులు ఇందిరమ్మ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రైతులకు పంటకు బోనస్ అంటూ ప్రచారం చేసుకుంటూ పథకాల పేరుతో జనాలను ఊదరగొడుతూ,కాంగ్రెస్ పార్టీ



సంవత్సరం కాలం గడిచినా కానీ,వారిచ్చిన ఆరు హామీలు ఎక్కడ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. వీరు రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టేందుకే,గ్రామ సభలను నిర్వహిస్తూ,అనర్హులకు చోటు ఇవ్వడంపై, స్తానిక ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై గ్రామ సభల్లో,,అధికారులను నిలదీస్తున్నారని అనర్హలను జాబితాలో చేర్చి మరోసారి మోసం చేసేందుకు మన ముందుకు వస్తున్నారని, అర్హులైన వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు,స్తానికులు గమనించాలని వారు తెలిపారు.

## కల్లుగీత కార్మికులకు సంక్షేమార్థం
# 18 మద్యం షాపులు కేటాయింపు

**నెల్లూరు జనవరి 24 సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లు గీత కార్మికుల సంక్షేమార్థం జిల్లాలో వారికి ప్రత్యేకంగా 18 మద్యం షాపులు కేటాయించినట్టు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో జిల్లాకు మంజూరైన 18 షాపులకు కల్లు గీత కార్మికుల్లోని ఉప కులాలకు షాపులను లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఈ లాటరీ లో గమళ్ల కులానికి 4, గౌండ్ల కులానికి 1, గౌడ కులానికి 7, గౌడ్ కులానికి 6 కేటాయించారు. కల్లు గీత కార్మికుల సంక్షేమ సమితి నాయకుల పరిశీలనలో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వారికోసమే జిల్లాలో ప్రత్యేకంగా మద్యం షాపులు కేటాయించారన్నారు. ఆయా కులాలలోని ఉప కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయించడం జరిగిందన్నారు. ఉప కులాలకు కేటాయించిన షాపుల వివరాలతో కూడిన నివేదిక ను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం షాపుల ఏర్పాటు కొరకు ఆయా ఉపకులాలలోని ఔత్సాహికుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా షాపుల లైసెన్స్ ఫీజులో వారికి 50 శాతం రాయితీ కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి శ్రీనివాసరావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బిసి కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం

**ఈ వో .నల్లగాలువ శ్రీనివాసరెడ్డి**

**మహానంది జనవరి 24 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో ఫిబ్రవరి మాసంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. మహానంది దేవస్థాన కార్యాలయంలో మీడియాతో సమావేశాన్ని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటితోపాటు మజ్జిగ బాదంపాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులు వికలాంగులు తదితరుల దర్శన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్యూలైన్లు, ప్రసాదాలు టికెట్ల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. క్షేత్రంలో విద్యుత్ అలంకరణతో పాటు వాహనాల పార్కింగ్ వద్ద విద్యుత్



సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వామి అమ్మ వాళ్ళ దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీన మహానందిశ్వర స్వామి ఉత్సవము మూర్తులు నంద్యాలకు బయలుదేరుతాయని తిరిగి అక్కడినుండి 23వ తేదీ బ్రహ్మ నందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులతో సహా మహానంది క్షేత్రానికి చేరుకుంటాయన్నారు. 24 ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు మహానంది క్షేత్రంలో ప్రారంభం అవుతాయని తెలిపారు. 26వ తేదీ లింగోద్భవం, 27 తెల్లవారుజామున స్వామి అమ్మవార్ల కళ్యాణం జరుగుతుంది అన్నారు 28 రథోత్సవం మార్చి 1న పూర్ణాహుతితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వై.మధు, వేద పండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ ఆలయ సూపరిండెంట్ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురంలో లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో

# ఆరోగ్య శిబిరం నిర్వహణ

**అనంతపురం :** అనంతపురం జిల్లా లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో నిర్వహించిన ఆరోగ్య పరీక్ష శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో





ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్. టీ. ఓ ) శ్రీ సురేష్ నాయుడు గారు, మోటార్ వాహన పరిశీలకులు (ఎంవీ ఐ ) శ్రీ డి. శ్రీనివాసులు గారు, లారీ యజమా నుల సంఘం అధ్యక్షుడు శ్రీ నీలకంఠం నాయుడు గారు, ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అమరనాథ రెడ్డి గారు, కార్యదర్శి శ్రీ రామలింగేశ్వర రెడ్డి గారు, మరియు సవేరా హాస్పిటల్ డాక్టర్లు ముఖ్యంగా డా. సందీప్ (కార్డియాలజిస్టు), ఆప్తలమిక్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 126 మంది డ్రైవర్లు మరియు లారీ యజమానులకు హృదయ సంబంధిత వ్యాధుల పరీక్షలు, కంటి పరీక్షలు మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. సవేరా హాస్పిటల్ వైద్యులు అందించిన సేవలు కొనియాడదగ్గవి. ఆరోగ్య పరీక్షల శిబిరం ద్వారా డ్రైవర్లు మరియు లారీ యజమానులు వారి ఆరోగ్యంపై అవగాహన పొందడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాల పట్ల ఆసక్తి కలిగించారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన లారీ యజమానుల సంఘ సభ్యులకు, సవేరా హాస్పిటల్ వైద్య బృందానికి, మరియు పాల్గొన్న వారందరికీ ప్రాంతీయ రవాణా అధికారి శ్రీ సురేష్ నాయుడు గారు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి

**కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి 20 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి సవిత**

**పెనుకొండలో నడి ఒడ్డున వచ్చే ఏడాది పరిటాల రవీంద్ర గారి విగ్రహం ఏర్పాటు**

**బడుగు బలహీన వర్గాలకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి పరిటాల రవీంద్ర మంత్రి సవిత**

**పెనుకొండ :** కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు పెనుకొండ శాసనసభ్యులు ఫ్యాక్షనిస్టుల అరాచకాలతో బలవుతున్న ప్రజల పక్షాన నిలిచి, సమాజ సమానత్వ సాధన కోసం



కృషిచేస్తూ, తాను అభిమానించిన ప్రజల మధ్యనే తుది వీడ్కోలు తీసుకున్న పరిటాల రవీంద్ర గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవిత గారు.లి ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ ఆఖరి శ్వాస వరకూ పేద ప్రజల కోసం పోరాడిన ధీరుడు పరిటాల రవీంద్ర. తెలుగుదేశం పార్టీ నాయకుడుగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి. పరిటాల రవీంద్ర అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని తెలియచేసారు.వచ్చే ఏడాదిలో పెనుకొండ లో పోరాటాల యోధుడు స్వర్గీయ పరిటాల రవి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలియచేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటియుసి)

# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**అనంతపురం :** ఉమ్మడి జిల్లా మీటర్ రీడర్స్ క్యాలెండర్ ఏఐటియుసి జిల్లా కార్యాలయం నందు ఆవిష్కరణ చేయడం జరిగింది, క్యాలెండర్ ఆవిష్కరణనకు ముఖ్య అతిథిగా



రాజేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు,మీటర్ రీడర్స్ కి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చొరవచూపాలన్నారు,ఇప్పటికే కాంట్రాక్టర్ల ద్వారా మీటర్ రీడర్లు చాలా నష్టపోయారన్నారు,ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు, ఇలాంటి సమస్యపై ఫిబ్రవరి 20వ తారీఖున విజయవాడలో జరిగే మీటర్ రీడర్స్ రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు,ఈ మహాసభల్లో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలోఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి,ఏఐటియుసి నాయకులు దుర్గాప్రసాద్,మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, అనంతపురం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం,నాయకులు దస్తగిరి,సలీం తదితరులు పాల్గొన్నారు

### పుట్టపర్తిలో ఘనంగా

# జాతీయ బాలికా దినోత్సవం

**పుట్టపర్తి :** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం , అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యనుములపల్లి పరిధిలోని ప్రాథమిక పాటశాల జగరాజుపల్లి కస్తూరిబా పాట శాల లో వైద్యాధికారులు జ్యోత్స్న భవ్య ల అద్వర్యములో విధ్యార్థి నులకు "ప్రతి ఆడపిల్ల ధైర్యం, వివేకం,దయ గుణాలు కలిగి ఉండాలని బాలికలందరికీ జాతీయ బాలికా శిశు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టింటికి ఆడబిడ్డ ప్రాణదీపం, మెట్టినింటికి మణిదీపం అనితెలియ పరచుచు ఆడపిల్లను పుట్టనిద్దం, వారికి భద్రత కల్పించి వారు స్వేచ్ఛ జీవితం అందించాలని ,ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాదని ఆడబిడ్డ అంటే దేవుడు ఇచ్చిన వరం మని, వారిని కాపాడుకొని సంతోషంగా ఉంచాలని, ఆరోగ్యవంతమైన జీవితం, విధ్య అందించిన వారు సుఖ సంతోషాలతో ఆనందముగా జీవిస్తారని తెలియపరచి "ఆమె కలలను సాకారం చేద్దామని" 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలని, అప్పుడే వారు శారీరకముగా మానసికముగా ద్రుడముగా ఉంటారని, పుట్టినింటికి మంచిపేరు తేవడమే కాక భావితరాలవారిని చక్కగా తీర్చిదిద్దగలరని తెలియపరిచారు ,బేటీ బచావో బేటీ పడావో అని తెలియజేశారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించారు .ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, , కస్తూరిబా పాఠశాల ఎస్ఓ నాగ సుప్రజ ఉపాధ్యాయులు బసుర్ బీ. ఎం ఎల్ హెచ్ పి అపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు వీరచిన్నమ్మ, ప్రమీల, జయమ్మ ఆశా కార్యకర్తలు మంజుల, జ్యోతి పాల్గొన్నారు.

# రాజమండ్రి చారిత్రక సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం

### జన్మ గృహాన్ని పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయ్యాలి

### ఆనాటి ఘటనలు కళ్ళకి కట్టినట్టు త్రీడి ఎఫెక్టు ప్రదర్శన కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 24సూర్య న్యూస్:** స్థానిక వంకాయల వారి విధిలో ఉన్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారి జన్మ గృహాన్ని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, కార్పరేషన్ అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, చారిత్రక నేపథ్యం, వారసత్వ సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం పంతులు వారి జన్మ గృహాన్ని అభివృద్ధి చేసి, సందర్శకులను ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ గృహాన్ని ఆనాటి స్మృతులు చెక్కు చెదరకుండా అభివృద్ధి పనులు చేపట్టడం ముఖ్యం అన్నారు. అదే సమయంలో ఈ గృహాన్ని సందర్శించడానికి వొచ్చే వారికీ ఆనాటి ఘటనలు అద్దం పట్టే విధంగా త్రీడి ఎఫెక్టు తో కూడిన ఒక ఫిల్మ్ డాక్యుమెంటరీ కూడా సిద్దం చేసి, ప్రదర్శించాలని స్పష్టం చేశారు. మండువా లోగిలిలో కూడిన ఈ చారిత్రక ఆధారాలు, ఆనాడు కందుకూరి వీరేశలింగం ఉపయోగించిన వస్తువులు, ప్రదేశాల్లో సజీవ సాక్ష్యం నిలిచే ఆకృతులలో అభివృద్ది చేయాల్సి ఉందన్నారు. రాజమహేంద్రవరం ఒక పర్యటక,



ఆధ్యాత్మిక, సాంస్కృతిక రాజధానిగా తనదైన ముద్ర వేసుకున్న దృష్ట్యా జిల్లాలోని దర్శనీయ స్థలాలో కందుకూరి వీరేశలింగం వారి జన్మ గృహాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక చక్కటి జ్ఞాపకంగా మిగిలి ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్శనలో వితంతు వివాహ ఘట్టం, సమావేశ మందిరం, సమాలోచన మందిరం, వివేకా వర్ధిని పుస్తకం ముద్రణ యంత్రాన్ని, లైబ్రెరీ, నివాస ప్రాంతం, ప్రదేశాలను మునిసిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించి, అధికారులకి సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది. అక్కడ చేతి వ్రాతతో ఉన్న ప్రదర్శన ను తిలకించడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరాలు తెలియ చేస్తూ, పురావస్తు శాఖ, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో చారిత్రక ఆధారాలు దెబ్బతినకుండా కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు అందించటానికి అనువుగా ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటన లో మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు,ఆర్ ఎమ్ సి ఎస్ ఈ – జి. పాండురంగ రావు, ఆర్ ఎమ్ సి ఈ ఈ ఆలీ, ఈ ఈ మాధవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


### ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో

# అభివృద్ధికి మహర్దశ

**సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, మినీ గోకులాలతో పల్లె సీమలు ప్రగతివైపుగా పయనిస్తున్న వైనం**

**మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు జనవరి 24 సూర్య న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో చిన్నగొట్టిగల్లు మండలం సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తున్నదని క్లస్టర్ ఇన్ చార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. శుక్రవారం క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ స్థానిక



చిన్నగొట్టిగల్లు పంచాయతీ బొల్లినేనివారి పల్లెలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చిన్నగొట్టిగల్లు మండలానికి ఐదు కోట్ల నిధులతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలానికి పాడి రైతుల సంక్షేమం కోసం 200కు పైగా మినీ గోకులాలను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికే దక్కుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పల్లె పల్లెల్లోనా డ్రైనేజీ కాలువ నిర్మాణాలు సిసి రోడ్లు తో పల్లె సీమలు అభివృద్ధి వైపు ప్రగతిని సాధిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మోహన రెడ్డి మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య చిట్టిబాబు నాయుడు వెంకటరమణ, మల్లి ఖార్జున, ఎర్రయ్య నాయుడు రామచంద్ర సుబ్రమణ్యం నారాయణ రాజగోపాల్ నాయుడు జయచంద్ర నాయుడు వెంకీ , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


### నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే బత్తుల బలరాం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 24సూర్య న్యూస్:** జె.యెన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మదర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కి ఘన స్వాగతం పలికిన హాస్పిటల్ యాజమాన్యం అనంతరం హాస్పిటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల



దుర్గేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు 24/7 అందుబాటులో ఉండేలా అత్యాధునిక వైద్య సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి మధర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసిన హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి ఏర్పాట్లను

# ముమ్మరం చేయండి





**శ్రీశైలం (దేవస్థానం ) జనవరి 24సూర్య న్యూస్** శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల ఏర్పాట్లను ముమ్మరంగా చేప ట్టాలని దేవస్థానం ఈవో ఎం.శ్రీని వాసరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈవో శ్రీనివాసరావు అధి కారులు, ఇంజనీర్లతో కలిసి పాతాళ గంగ స్నాన ఘాట్లు, డార్మెంటరీలు, కళ్యాణ కట్ట, మల్లికార్జున సదన్ సిద్ధ రామప్ప కాంప్లెక్స్ పైన ఉన్న సూట్ రూములను పరిశీలించారు. పాతాళ గంగ స్నాన ఘట్టాల బార్కెట్లను పటిష్టంగా నిర్మించాలని సూచించారు, స్నాన ఘాట్ల వద్ద అవసరమైన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. శివదీక్ష శిబిరాల్లో కూడా భక్తులకు తగినన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

**బిసి హాస్టల్ల అధికారులపై పరస్పర ఆరోపణలు చెయ్యడం మంచి పరిణామం కాదు,**

# బిసి హాస్టల్ వ్యవస్థ కుంటుపడే ప్రమాదం వుంది!

**బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్**

**కదిరి :** శ్రీ సత్య సాయి జిల్లాలో గత నెలరోజుల నుండి బిసి సంక్షేమ శాఖలో అధికారులపై ఆరోపణలు తీవ్ర స్థాయిలో వస్తున్నాయని కదిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో బిసి ప్రచార



కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు... సత్య సాయి జిల్లాలో సుమారు అరవై దాకా బిసి హాస్టల్లు వున్నాయని, ఈ హాస్టల్లలో సుమారు పదివేల మంది దాకా విద్యార్థులు వసతి పొందుతూ చదువుకొంటున్నా రని బిసి హాస్టల్ వ్యవస్థలో జిల్లా అధికారిని, డివిజన్ స్థాయి అధికారులు, వార్డన్ల మీద నిరంతరం గత ఇరవై రోజుల నుండి ఆరోపణలు వార్తపత్రికల్లో పలు సంఘాల వారు తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయని ఇందుకు కారణం బిసి సంక్షేమ శాఖలోని అంతర్గత లోపాలు బట్టబయలు కావడమే ప్రధానలోపాలని తెలిపారు... ఇప్పటికైనా బిసి సంక్షేమ శాఖలో అందరూ ఒక్కటై, ఐక్యతతో వారి, వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. ఇలాంటి విమర్శలు ఎక్కువ అవ్వడం వల్ల హాస్టల్లో చదువుతున్న పిల్లల మీద ప్రభావం పడి వారి భవిష్యత్తు ప్రశ్నర్థకం అవుతుందని తెలిపారు. బిసి సంక్షేమ హాస్టల్లు ఎన్నో పోరాటాల ఫలితంగా మహాత్మా జ్యోతి రావు పూలే, జ్యోతి భా పూలే గారి ఆశయాలతో ఏర్పడినాయని, బిసి సంక్షేమ శాఖలోని అంతర్గత లోపాల వల్ల రోడ్డుకెక్కడం సమంజసం కాదని బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి జయకుమార్ పాల్గొన్నారు.

# లేత జొన్న గడ్డి విషంతో సమానం

**బత్తలపల్లి :** లేత జొన్న గడ్డి గొర్రెలకు విషంతో సమానమని వాటిని తిన్న గొర్రెలు వైద్యసహాయం అందేలోపు మృతి చెందుతాయని బత్తలపల్లి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పరాచెరువు పంచాయతీలోనూ, మాల్యవంతం పంచా యతీలోని వెంకటగారిపల్లి గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గొర్రెలు, మేకల కాపర్లనుద్దేశించి మాట్లాడుతూ లేత జొన్న గడ్డిలో హైడ్రోజన్ సైనిక్ అనే విషపదార్థం ఉంటుందని గడ్డితిన్న వెంటనే చనిపోతాయని ఇది గుర్తించి గొర్రెల మేపుకు తీసుకువెళ్లేవారు లేత జొన్న గడ్డి ఉన్న పొలాల వైపు తమ గొర్రెలు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం 79 పశువులకు చికిత్సలు చేశారు. 22 పశు వులకు గర్భకోశ చికిత్సలు అందించారు. 8.970 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సురేష్ నాయక్, మారుతి, సాయి, మురళి, తిరుపతయ్య, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# పొలం సరిహద్దు వివాదం పై ఘర్షణ

**ఒక వ్యక్తిపై దాడి తీవ్రమైన గాయాల తో రక్త స్రావం వైద్యశాలకు తరలింపు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 24 సూర్య న్యూస్ :** నందిగామ మండలం చందాపురం గ్రామంలో పొలం హద్దురాళ్ల గురించి వివాదం హత్యాయత్నానికి దారి తీసింద, నూరాల్లోకి వెళితే,చందాపురం గ్రామం లో గురువారం రాత్రి 7.00 నుండి 8. 00 గం.,, ల మధ్య సమయం లో పొలం సరిహద్దు రాళ్ళ విషయం పై ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణ లో గద్దె ఆంజనేయ ప్రసాద్ పై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు మారణాయుధా లు, కర్రలతో దాడి చేశారు.గద్దె దేవి బాధితుని భార్య వివరాలు తెలియజేశారు గద్దె నర్సింహా రావు అమ్ముకొన్న పొలం హద్దు చూపించ మని పిలిచి హత్య యత్నం చేసిన , గద్దె రమేష్,వసంత నరేష్, గుప్తా , వినోద్





మరి కొందరు. ఈ పొలం సరి హద్దు కంచేటి శ్యామ్ కుమార్ వాళ్ళది వీరికి సంబంధం లేదు. కాని కావాలని పిలిచి నా భర్త గద్దె ఆంజనేయ ప్రసాద్ పై హత్యాయత్నం చేశారు.పొలం వద్ద అరుపులు వినిపించడం తో చుట్టుప్రక్కల వాళ్ళు బార్య గద్దె దేవికి తెలుపగ అప్పటికే తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో ఆపస్మారక స్థితిలో పడివున్న తన భర్త ను నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించటం జరిగింది అని గద్దె దేవి మీడియా కు తెలిపింది.ఈ దాడి విషయం పై పోలీసుల కు ఫిర్యాదు చేశామని దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాదితులు డిమాండ్ చేశారు.